DD9 వార్త
తెలుగు దినపత్రిక
శనివారం 03-01-2026

# కేసీఆర్ అసెంబ్లీకి రాకపోతే బీఆర్ఎస్‌ను దేవుడు కూడా కాపాడలేడు

- రాజీనామా ఆమోదానికి ముందు కౌన్సిల్‌లో మాట్లాడే అవకాశం కోరడం జరిగింది
- ఈ నెల 5న రాజీనామా కారణాలు వెల్లడిస్తాను
- కేసీఆర్‌ను టెర్రరిస్ట్‌తో పోల్చడం దుర్మార్గం
- ముఖ్యమంత్రి మాట తీరు మార్చుకోవాలని హెచ్చరిక
- పాలమూరు–రంగారెడ్డి ద్వారా ఒక్క ఎకరానికీ నీళ్లు ఇవ్వలేదు

2 లో






## కేఎల్ఆర్ కళాశాల బస్సుకు

# ప్రమాదం

### 60 మంది విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం

- కృష్ణసాగర్ అటవీ మార్గంలో కేఎల్ఆర్ బస్సు పల్టీ..
- కళాశాల నిర్లక్ష్యానికి ప్రత్యక్ష సాక్ష్యం డ్రైవర్
- ఆర్టీవో నిద్రపోతే విద్యార్థుల రక్తం రోడ్డెక్కుతోంది..
- పర్మిట్ ఉందా? ఫిట్నెస్ ఉందా? ప్రశ్నలే మిగిలాయి..
- నిర్లక్ష్యంపై చర్యలు లేకుంటే ప్రమాదాలు పరిపాటవుతాయి



7 లో

విద్యాసంస్థల యాజమాన్యాల నిర్లక్ష్య వైఖరిని బహిర్గతం చేస్తున్నాయి. ఫిట్‌నెస్ సర్టిఫికెట్ లేని, సాంకేతిక లోపాలతో ఉన్న వాహనాలను నిర్భయంగా రోడ్లపైకి దింపుతూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. స్టీరింగ్ లాక్ అవ్వడం, బ్రేక్ ఫెయిల్యూర్ వంటి ప్రమాదకర లోపాలపై ముందస్తు తనిఖీలు చేయకపోవడం వల్లే అనేక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయన్న విమర్శలు వస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఆర్టీఓ అధికారులు క్రమం తప్పకుండా తనిఖీలు చేపట్టి కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉన్నప్పటికీ, ఆ బాధ్యతను విస్మరిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. తనిఖీల పేరుతో మామూళ్లకు అలవాటు పడుతూ నిబంధనల అమలును కాగితాలకే పరిమితం చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రమాదం జరిగిన తర్వాత మాత్రమే కదిలే పరిపాటిగా అధికార యంత్రాంగం మారిపోవడం పట్ల తల్లిదండ్రుల్లో భయం, ఆందోళన పెరుగుతోంది. లాభాలకే ప్రాధాన్యం ఇస్తూ విద్యార్థుల భద్రతను పక్కన పెట్టిన యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రతి స్కూల్ బస్సును సమగ్రంగా తనిఖీ చేసి ఫిట్‌నెస్ లేని వాహనాలను వెంటనే రోడ్లపై నుంచి తొలగించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, జనవరి 02, డీడీ9 వార్త

## అక్రమ మట్టితోలకలపై అధికారులు దాడి



14 లో

- మట్టి తరలిస్తున్న ట్రాక్టర్ పరార్,జెసిబి సీజ్
- జెసిబిని పోలీస్ స్టేషన్‌కు తరలింపు
- మా భూమి ఆక్రమించి అక్రమముగా మట్టి అమ్మకం
- రెవెన్యూ అధికారులకు బాధితులు ఫిర్యాదు

## బాలకార్మిక వ్యవస్థ నిర్మూలించాలి..



12 లో

- పిల్లలతో వెట్టిచాకిరి చేయిస్తే క్రిమినల్ కేసులు నమోదు
- బాల కార్మికులు కనిపిస్తే 1098, డయల్ 100కు సమాచారం అందించండి.
- జిల్లా ఎస్పి రోహిత్ రాజు

## సంక్రాంతికి ఊరెళ్తున్నారా..

# జరభద్రం!

- అప్రమత్తంగా ఉండాలంటున్న పోలీసులు
- అనుమానితుల కదలికలపై సమాచారం అందించాలి
- కాలనీల్లో, ఇంటి పరిసరాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు శ్రేయస్కరం

9 లో



## కేసీఆర్ అసెంబ్లీకి రాకపోతే

# బీఆర్ఎస్‌ను దేవుడు కూడా కాపాడలేడు

- ఇన్‌టేక్ పాయింట్ మార్పుపై కేసీఆర్ వివరణ ఇవ్వాలి
- బబుల్ షూటర్లకు పెత్తనం ఇస్తే ప్రజలకు అర్థం కాదు
- ఆంధ్రా నాయకులు నీళ్లు దోచుకుంటే తెలంగాణ నాయకులు మౌనం
- ప్రతిపక్షాలను తిట్టేందుకే అసెంబ్లీ కాదని వ్యాఖ్య
- శాసన మండలి మీడియా పాయింట్లో కవిత

**హైదరాబాద్,డిడి9 వార్త**



కేసీఆర్ అసెంబ్లీకి హాజరుకాకపోతే బీఆర్ఎస్ పార్టీని దేవుడు కూడా కాపాడలేడని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత శుక్రవారం శాసన మండలి మీడియా పాయింట్‌లో అన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ప్రయోజనాల కోసం కేసీఆర్ తప్పనిసరిగా అసెంబ్లీకి రావాలని స్పష్టం చేశారు.తాను ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసి నాలుగు నెలలు పూర్తయినా ఇప్పటికీ ఆమోదం జరగలేదని కవిత తెలిపారు. తన రాజీనామా ఆమోదానికి ముందు కౌన్సిల్‌లో మాట్లాడే అవకాశం ఇవ్వాలని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డిని కోరినట్లు ఈ సందర్భంగా తెలిపారు.ఈ నెల 5వ తేదీన మాట్లాడే అవకాశం ఇస్తామని చైర్మన్ హామీ ఇచ్చారని, ఆ రోజే తన రాజీనామాకు గల కారణాలను తెలంగాణ ప్రజలకు వివరిస్తానని వెల్లడించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై కవిత ఘాటుగా స్పందించారు. కేసీఆర్‌ను టెర్రరిస్ట్‌తో పోల్చుతూ చేసిన విమర్శలతో తన రక్తం మరుగుతోందని అన్నారు. ఉద్యమ నాయకుడిని కసబ్ వంటి ఉగ్రవాదితో పోల్చడం సరికాదని, అలాంటి మాటలు ముఖ్యమంత్రి స్థాయికి తగవని వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి తన మాట తీరు మార్చుకోవాలని హెచ్చరించారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్ అంశంపై మాట్లాడుతూ, గత 12 ఏళ్లలో ఒక్క ఎకరానికి కూడా నీరు ఇవ్వలేదన్నది నూటికి వెయ్యి శాతం వాస్తవమని కవిత స్పష్టం చేశారు. జూరాల నుంచి శ్రీశైలం వరకు ఇన్‌టేక్ పాయింట్ ఎందుకు మార్చారో కేసీఆర్ వివరించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పాలనలో కూడా పాలమూరు-రంగారెడ్డి పరిస్థితి మారలేదని విమర్శించారు.ఆంధ్రప్రదేశ్ నాయకులు రాజకీయాలకు అతీతంగా తమ ప్రాంతాల ప్రయోజనాల కోసం నీళ్లను వినియోగించుకుంటున్నారని, కానీ తెలంగాణ నాయకుల్లో మాత్రం ఆ స్థాయి చిత్తశుద్ధి కనిపించడం లేదని కవిత వ్యాఖ్యానించారు. ప్రాజెక్టులను రాజకీయాల కోసం ఆపి ప్రతిపక్షాలను బద్నాం చేయడం సరికాదని, ప్రజా ప్రయోజనాలే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. చివరగా తెలంగాణ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఈ ఏడాది ప్రజలు కోరుకున్న అన్ని పనులు నెరవేరాలని ఆకాంక్షిస్తున్నానని కవిత తెలిపారు.






# మేడారంలో చిరు వ్యాపారస్తుల పై అధికారుల దౌర్జన్యాలు ఆపాలి

- * మేము ఎక్కడికి పోవాలి అని రోధిస్తున్న చిరు వ్యాపారస్తులు.
- * మేడారం తుడుం దెబ్బ గ్రామ కమిటీ అధ్యక్షులు గడిగ సునిల్.

**తాడ్వాయి ( జనవరి 02 డిడి 9 వార్త ) :-**



మేడారం జాతరలో స్థానిక చిరు వ్యాపారస్తులపై అధికారులు చేసిన దాడిని మేడారం తుడుం దెబ్బ అధ్యక్షులు వ్యతిరేకించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధి అంటే అందరికీ మేలు చేసేదై ఉండాలి గాని చిన్న చిన్న వ్యాపారస్తుల పొట్ట కొట్టే విధంగా ఉండదని ఆయన వండిపడ్డారు. మేడారం ఆర్టీసీ బస్టాండ్ పరిధిలో రోడ్డు అభివృద్ధి పనులు కావలసిన దానికంటే ఎక్కువ విస్తీర్ణం చేసి అక్కడ నుండి వడ్డీలకు డబ్బులు తెచ్చుకొని రోజువారి వ్యాపారం చేసుకుంటున్న షాపులను అక్కడ నుండి తీసివేయాలని అధికారులు అనడం సరికాదని ఆయన మండిపడ్డారు. పేదల యొక్క బతుకుదెరువు పక్కన పెట్టి కార్పొరేట్ సంస్థలు లాభం కోసం ఇక్కడ ఉన్న అధికారులు కలెక్టర్ గారు మండల రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించి చిరు వ్యాపారస్తుల పొట్ట కొట్టకుండా చూడాలని లేకపోతే మేడారం తుడుం దెబ్బ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు చేస్తామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మేడారం తుడుం దెబ్బ సంఘం నాయకులు సిధా బోయిన రవి, ఆలం సుధీర్, ఆలం శంకర్, మేడారం యువకులు,షాపులకు సంబంధించిన వాళ్లు K లక్ష్మయ్య, v పవన్, k. విక్రమ్, b. నవ్య s. సమ్మయ్య, k రాజేశ్వరి, తెల్లం లత తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీ విద్యార్థినులకు అండగా సబ్ కలెక్టర్

- ఐఐటీ, నీట్ కోచింగ్ పుస్తకాల పంపిణీ – సబ్ కలెక్టర్ మ్రినాలి శ్రేష్ట

**భద్రాచలం, జనవరి 2 (డిడి9 వార్త)**



భద్రాచలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థినిలకు IIT-JEE, NEETతో పాటు ఇతర పోటీ పరీక్షల సన్నాహకానికి అవసరమైన మద్దతు అందించేందుకు భద్రాచలం సబ్ కలెక్టర్ మ్రినాలి శ్రేష్ట చొరవ చూపారు. శుక్రవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో కేజీబీవి విద్యార్థినిలకు గ్రూప్స్ మెయిన్స్, IIT-JEE, NEETకు సంబంధించిన కోచింగ్, రిఫరెన్స్ పుస్తకాలను అందజేశారు. ఇటీవల కేజీబీవి పాఠశాల సందర్శన సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థినిలు చేసిన అభ్యర్థన మేరకు వెంటనే స్పందించి ఈ పుస్తకాలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినీలతో సంభాషించిన సబ్ కలెక్టర్, పోటీ పరీక్షలకు సన్నాహక వ్యూహాలపై మార్గదర్శనం అందించారు. క్రమశిక్షణతో కూడిన అధ్యయన విధానాలను అలవర్చుకోవాలని, అందుబాటులో ఉన్న విద్యా వనరులను పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు. విద్యార్థులు తమ విద్యా, కెరీర్ లక్ష్యాలలో రాణించేలా అవసరమైన అన్ని మద్దతు అందించేందుకు సబ్‌డివిజనల్ అడ్మినిస్ట్రేషన్ కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ స్రవంతి, ఉపాధ్యాయులు యశోద, కావ్య, శ్వేత, వెంకటలక్ష్మి, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# కె.ఎల్.ఆర్ కాలేజీ బస్సు ప్రమాదంపై సమగ్ర విచారణ జరిపించాలి

- **గాయపడిన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలి**
- **ఓవర్‌లోడ్, అతివేగమే ప్రమాదానికి కారణం: సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ డిమాండ్**



**భద్రాచలం, జనవరి 1 (డిడి9 వార్త):**
కేవల్ఆర్ ఇంజనీరింగ్ కాలేజ్‌కు చెందిన బస్సు ప్రమాదంపై సమగ్ర విచారణ జరిపించాలని, ప్రమాదంలో గాయపడిన విద్యార్థులు, విద్యార్థినులకు తక్షణమే మెరుగైన వైద్యం అందించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రమాదంలో గాయపడిన విద్యార్థులను హుటాహుటిన భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించగా, అక్కడ చికిత్స పొందుతున్న విద్యార్థులను సిపిఎం బృందం పరామర్శించింది. ఈ సందర్భంగా గాయపడిన విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. మొత్తం 32 మంది విద్యార్థులు గాయపడినట్లు, వారందరికీ వైద్యం అందిస్తున్నామని వైద్యులు తెలిపారు. ఇందులో ఐదుగురు విద్యార్థులకు తీవ్ర గాయాలు కాగా, ఒకరి పరిస్థితి విషమంగా ఉందని చెప్పారు. మెరుగైన చికిత్స కోసం కొంతమందిని ప్రైవేటు ఆసుపత్రులకు తరలించినట్లు వెల్లడించారు. అనంతరం ప్రమాదానికి గల కారణాలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నట్లు ఏజే రమేష్ తెలిపారు. విద్యార్థులు తెలిపిన వివరాల ప్రకారం, కాలేజీకి రెండు బస్సులు ఉండగా, వాటిలో ఒకటి గత వారం రోజుల క్రితం రిపేరుకు వెళ్లడంతో, రెండు బస్సుల్లో ప్రయాణించాల్సిన విద్యార్థులందరినీ ఒకే బస్సులో తీసుకువెళ్లారని చెప్పారు. ఓవర్‌లోడుతో పాటు డ్రైవర్ అతివేగంగా వాహనం నడపడం వల్లే ప్రమాదం జరిగిందని ఆరోపించారు. బస్సు రిపేరులో ఉన్న సమయంలో ప్రత్యామ్నాయంగా మరో బస్సును ఏర్పాటు చేయాలి తప్ప, విద్యార్థులందరినీ ఒకే బస్సులో తరలించడం పూర్తిగా నిర్లక్ష్య వైఖరేనని ఏజే రమేష్ అన్నారు. కాలేజీ బస్సులకు సంబంధించి ఆర్‌టిఏ అధికారులు ఫిట్‌నెస్ సర్టిఫికెట్ ఇచ్చారా? ఇచ్చి ఎంత కాలమైంది? విద్యా సంవత్సరం ప్రారంభంలోనే అన్ని బస్సులకు తనిఖీలు నిర్వహించారా లేదా? అనే అంశాలన్నింటిపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అలాగే కాలేజీ బస్సులపై ఆర్‌టిఓ అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం భద్రాచలం పట్టణ కార్యదర్శి గద్దం స్వామి, కార్యదర్శి వర్గ సభ్యులు వై. వెంకట రామారావు, పట్టణ కమిటీ సభ్యులు కుంజా శ్రీనివాస్, కోరాడ శ్రీనివాస్, ఎస్. భూపేంద్ర, ఎన్. నాగరాజు తదితరులు పాల్గొన్నారు.




# అంగన్వాడీ కేంద్రాలకు రెండు నెలలుగా అందని గుడ్లు..!

**డిడి 9 వార్త మహబూబాబాద్ జిల్లా బ్యూరో జనవరి2:**
బయ్యారం మండలంలోని అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో గత రెండు నెలలుగా గుడ్ల సరఫరా నిలిచిపోవడంతో గర్భిణులు, బాలింతలు మరియు చిన్నారులకు పౌష్టికాహారం అందడం లేదు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఈ పథకం క్షేత్రస్థాయిలో విఫలమవుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. పౌష్టికాహారం అందక ఇబ్బంది పడుతున్న లబ్ధిదారుల కోసం ప్రభుత్వం వెంటనే స్పందించాలని ప్రజలు కోరుతున్నారు. సిడిపిఓ శిరీష వివరణ కోరగా తొందరలోనే అంగన్వాడీ సెంటర్లకు గుడ్లను సరఫరా చేస్తామని పేర్కొన్నారు.

# భద్రాచలంలో ట్రాఫిక్ పోలీసుల 'స్పెషల్ డ్రైవ్'

- **హెల్మెట్ , డ్రైవింగ్ లైసెన్స్ లేకపోతే జరిమానా తప్పదు**
- **మైనర్లకు వాహనాలిస్తే తల్లిదండ్రులపై చర్యలు -- ట్రాఫిక్ ఎస్ఐ పి. తిరుపతి రావు హెచ్చరిక**
- **పెండింగ్ చలానాలపై ప్రత్యేక దృష్టి -- పెండింగ్ చలానాలు వసూలు**
- **ఫారెస్ట్ ఆఫీస్ వద్ద విస్తృత తనిఖీలు**



**భద్రాచలం, జనవరి 2 (డిడి9 వార్త)**
భద్రాచలం పట్టణంలో రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా ట్రాఫిక్ పోలీసులు కొరడా ఝుళిపిస్తున్నారు. పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ పి. తిరుపతి రావు ఆధ్వర్యంలో శుక్రవారం ప్రధాన రహదారిలోని ఫారెస్ట్ ఆఫీస్ సమీపంలో ద్విచక్ర వాహనదారులపై కఠిన తనిఖీలు నిర్వహించారు. నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులకు చుక్కలు చూపించారు. హెల్మెట్, లైసెన్స్ ఉంటేనే ప్రయాణం చేయాలని వాహనదారులకు కౌన్సిలింగ్ ఈ తనిఖీల్లో భాగంగా హెల్మెట్ ధరించని వారు, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుతున్న వారిని గుర్తించి భారీగా జరిమానాలు విధించారు. కేవలం జరిమానాలతో సరిపెట్టకుండా, నిబంధనలు పాటించకపోవడం వల్ల కలిగే ప్రమాదాల గురించి వాహనదారులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. "ప్రతి ప్రాణం విలువైంది.. ట్రాఫిక్ రూల్స్ పాటించడం అంటే మిమ్మల్ని మీరు కాపాడుకోవడమే" అని ఎస్ఐ తిరుపతి రావు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

**తల్లిదండ్రులకు సీరియస్ వార్నింగ్**
పట్టణంలో మైనర్లు వాహనాలు నడపడంపై ఎస్ఐ తీవ్రంగా స్పందించారు. మైనర్లకు వాహనాలు ఇచ్చే తల్లిదండ్రులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని వారికి వాహనాలు ఇవ్వొద్దని సూచించారు. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న చలానాలపై పోలీసులు ఈ తనిఖీల్లో ప్రత్యేక దృష్టి పెట్టారు. ఆన్లైన్ తనిఖీల ద్వారా పెండింగ్ చలానాలు ఉన్న వాహనాలను గుర్తించి, అక్కడికక్కడే వాటిని చెల్లించేలా చర్యలు తీసుకున్నారు. ఈ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, వాహనదారులు సహకరించాలని పోలీసులు కోరారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏఎస్సై శంకర్, పోలీస్ సిబ్బంది మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# అలెం ముఖేష్‌కు దిడ్డి మోహన్ రావు చేయూత

- **చత్తీష్‌గఢ్ బాంబు పేలుడులో కాలు కోల్పోయిన జవాన్**
- **భూపతిపురం గ్రామానికి చెందిన అలెం ముఖేష్‌కు అపన్నహస్తం**
- **ముందుకొచ్చిన కాటాపురం సర్పంచ్ దిడ్డి మోహన్ రావు**
- **ఉపసర్పంచ్ పాలకుర్తి బాబు ఆర్థిక సహాయం**
- **శాలువాతో జవాన్‌కు ఘన సన్మానం**

**ఏటూరునాగారం క్రైం,జనవరి 2 (డిడి9 వార్త)**
చత్తీష్‌గఢ్‌లో మావోయిస్టులు అమర్చిన బాంబు పేలుడులో కాలు కోల్పోయిన జవాన్ అలెం ముఖేష్‌కుటుంబం అపన్నహస్తం కోసం ఎదురుచూస్తోంది. ఏటూరునాగారం మండలంలోని భూపతిపురం గ్రామానికి చెందిన అలెం ముఖేష్, చత్తీష్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ అడవుల్లో పోలీస్ విధులు నిర్వహిస్తూ కాంబింగ్ ఆపరేషన్‌కు వెళ్లిన సమయంలో ఈ ఘోర సంఘటన చోటుచేసుకుంది. ఈ విషయం తెలుసుకున్న కాటాపురం గ్రామ సర్పంచ్ దిడ్డి మోహన్‌రావు, ఉప సర్పంచ్ పాలకుర్తి బాబు ఆధ్వర్యంలో యువకులు ముందుకొచ్చి జవాన్‌కు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దిడ్డి మోహన్ రావు అలెం ముఖేష్‌కు నగదు సహాయం చేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఉప సర్పంచ్ పాలకుర్తి బాబు కూడా తన వంతు సహాయం అందించి, ధైర్యం కోల్పోవద్దని, దేవుడు తప్పక న్యాయం చేస్తాడని భరోసా ఇచ్చారు. మావోయిస్టులు అమర్చిన బాంబు పేలుడులో తీవ్రంగా గాయపడినప్పటికీ ప్రాణాలతో బయటపడ్డానని జవాన్ అలెం ముఖేష్ తెలిపారు. ఈ ఘటన గ్రామ ప్రజలను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని, ఇది హృదయవిదారక సంఘటనగా వారు అభివర్ణించారు. జవాన్ కుటుంబం జీవితాంతం ఇబ్బందులు పడకూడదని, కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు. తమ వంతుగా సాధ్యమైనంత వరకు సహాయం చేస్తామని సర్పంచ్ దిడ్డి మోహన్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో తడక హరీష్, ఇందారపు లాలయ్య, దిలావర్ ఖాన్, మేడిశెట్టి మల్లయ్య, యువకులు దిడ్డి రంజిత్, బందెల తిరుపతి, సత్యం, పుల్లూరి వెంకటేష్, మారుతి పాల్గొన్నారు.

## బస్టాండ్ పక్కన మద్యం దుకాణాలు మూయించాలని

# సర్పంచికి వినతి పత్రం సమర్పించిన గ్రామ ప్రజలు

- **అంతర్గంలో అక్రమ బెల్ట్ షాపులను వెంటనే మూయించాలి -గ్రామ ప్రజలు**



**పెద్దపల్లి జిల్లా, జనవరి 02 (డి డి 09 వార్త)**
పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం ఊరు అంతర్గాం గ్రామంలోని ప్రధాన రహదారి పక్కన ఉన్నటువంటి మద్యం దుకాణాలనుమూసివేయాలని గ్రామ సర్పంచ్,కార్యదర్శి కి గ్రామ ప్రజలు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ రోడ్డు పక్కన బస్టాండ్ ఉండటం జరిగిందని, బస్టాండ్ పక్కనే మద్యం దుకాణాలు ఉండటం వలన ఉదయం నుండి రాత్రి వరకు మద్యం బాబులకు అడ్డగా మారడంతో మద్యం బాబులు తాగిన మత్తులో అందరి ని ఇబ్బంది చేస్తున్నారని, మద్యం బాబులు అసభ్య ప్రవర్తన గొడవలు మితిమీరడంతో బస్టాండ్ లో వేచి ఉండే ప్రయాణికులు మహిళలకు బస్టాండులో వేచి ఉండడానికిభయపడుతున్నారు. బెల్టు షాపులు నిర్వహిస్తూ ప్రజల శాంతి భద్రత రక్షణ కోసం దుకాణదారులు పట్టించుకోవడంలేదు. గ్రామంలో ఈ ప్రధాన సమస్య అయిన మద్యం దుకాణాలను వెంటనే మూసివేయాలని లేనిచో గ్రామ ప్రజలు అందరూ కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని గ్రామ సర్పంచి ధారవేణి జ్యోతి కి వినతి పత్రం సమర్పించడం జరిగిందని గ్రామ ప్రజలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ జెండా ఎగరాలి

- **ములుగు మండల అధ్యక్షుడు సానికొమ్ము రమేష్ రెడ్డి**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

రానున్న ములుగు మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ జెండా ఎగరాలని బీఆర్ఎస్ ములుగు మండల అధ్యక్షుడు సానికొమ్ము రమేష్ రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం ములుగు మండలంలో మున్సిపాలిటీ పరిధిలోని బీఆర్ఎస్ ముఖ్య నేతలతో సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటీ ఎన్నికలకు సన్నద్ధం అవుతుందని,దానికి ప్రతి బీఆర్ఎస్ కార్యకర్త సైనికులుగా పని చేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీల అమలు వైఫల్యాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు.ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే కాంగ్రెస్ నాయకులు అభివృద్ధి గురించి మాట్లాడుతూన్నారని ఆయన మండిపడ్డారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చెన్న విజయ్ గోవింద్ నాయక్ సకినాల బావని భిక్షపతి మహేష్ తదితర నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# వాజేడు మండలంలో ఆంగ్ల ప్రతిభా పాటవ పోటీలు – 8 మంది విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపిక

**వాజేడు జనవరి 2 (డీడీ9 వార్త):**

ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలోని వాజేడు నాగారంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జనవరి 2, 2026న ఇంగ్లీషు భాషా ఉపాధ్యాయుల సంఘం (ఎల్టా) ఆధ్వర్యంలో మండల స్థాయి ఆంగ్ల ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు.ఈ పోటీలను ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలల విభాగాలలో సీనియర్, జూనియర్ కేటగిరీలుగా నిర్వహించారు. ఒలింపియాడ్ రాత పరీక్షలు, ఉపన్యాస పోటీల ద్వారా విద్యార్థుల ఆంగ్ల భాషా నైపుణ్యాలను పరీక్షించారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన ఎనిమిది మంది విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ప్రభుత్వ పాఠశాలల విభాగంలో సీనియర్ కేటగిరీలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వాజేడు నాగారం విద్యార్థులు ఆర్. లోకేష్, సి.హెచ్. మహేష్ ఎంపికయ్యారు. జూనియర్ కేటగిరీలో ఎ. బిల్వనాథ్, ఎన్. నిశిత జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. అలాగే ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాలల విభాగంలో సీనియర్, జూనియర్ కేటగిరీలలో పెద్ద గొల్లగూడెం ఆశ్రమ పాఠశాల విద్యార్థులు బి. జ్యోత్స్న, బి. లక్ష్మి వినిత, టి. జాహ్నవి, యు. అక్షరలు ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోయం ఆనందరావు అభినందించారు. ఈ కార్యక్రమంలో పోరిక స్వరూప్ సింగ్, ఆంగ్ల ఉపాధ్యాయులు చల్లగురుగుల మల్లయ్య, బుచ్చిబాబు, నారాయణమ్మతో పాటు ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ ట్యాంక్‌లకు క్లీనింగ్ మోక్షం ఎప్పుడు..

**మండలం పరిధిలోని గ్రామపంచాయతీల్లో మిషన్ భగీరథ తాగునీటి సరఫరాపై ప్రజల నుంచి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వాటర్ ట్యాంక్‌లకు క్లీనింగ్ జరగడం లేదని, అధికారులు ఇటువైపు వచ్చి పరిశీలనలు చేయడం లేదని, ఎప్పుడు వచ్చిన. దాఖలు లేవని గ్రామస్తులు వాపోతున్నారు. ట్యాంక్‌లలో పేరుకుపోయిన మురికి కారణంగా త్రాగునీరు కలుషితంగా మారుతోందని ఆరోపిస్తున్నారు. ఈ నీటిని తాగడంతో అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మిషన్ భగీరథ పథకం ద్వారా స్వచ్ఛమైన తాగునీరు అందించాల్సిన బాధ్యతను అధికారులు విస్మరిస్తున్నారని విమర్శిస్తున్నారు. తక్షణమే అధికారులు స్పందించి ట్యాంక్‌లను పరిశీలించి క్లీనింగ్ చేయించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.**

- **రామాలలో వాటర్ ట్యాంక్‌లకు క్లీనింగ్ జరగడం లేదని ఆరోపిస్తున్న ప్రజలు ..**
- **అధికారులకు పలుమార్లు విన్నవించుకున్న పట్టించుకున్న దాఖలు లేవని చెప్తున్నా ప్రజలు...**
- **త్రాగునీటిలో చిన్న చిన్న పురుగులు, ఎర్రలు ఉన్నాయని ఆరోపణలు..**
- **ఈ నీటిని తాగడం వల్ల జ్వరాలు, విరేచనాలు, వాంతులు, చర్మ వ్యాధులు వంటి అనేక రకాల అనారోగ్య సమస్యలు ఎదురవుతున్నాయని అంటున్నారు...**
- **అధికారులు త్రాగు నీటి నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరుకుంటున్న గ్రామస్తులు ...**
- **-నూతన చేపట్టిన సర్పంచ్ ల వల్ల న్యాయం జరిగేన...?**

**పినపాక , జనవరి 2 (డి డి 9 వార్త) ఆర్సి...**

కరకగూడెం, మండలం పరిధిలోని పలు గ్రామపంచాయతీల్లో మిషన్ భగీరథ తాగునీటి సరఫరాపై ప్రజల నుంచి తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామాల్లో ఏర్పాటు చేసిన మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్‌లను సంవత్సరాలుగా తరబడి సరైన క్లీనింగ్ జరగడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ట్యాంక్‌లను క్రమం తప్పకుండా శుభ్రపరచకపోవడం వల్ల అందులో మురికి గా , చెత్త, మట్టిగా పేరుకుపోయి, అదే నీరు నేరుగా ఇళ్లకు సరఫరా అవుతోందని ఆరోపిస్తున్నారు.

కొన్ని గ్రామాల్లో త్రాగునీటిలో చిన్న చిన్న పురుగులు, ఎర్రలు కనిపిస్తున్నాయని, మరికొన్ని చోట్ల నీరు పూర్తిగా మురికిగా, దుర్వాసనతో వస్తోందని ప్రజలు నిర్భయంగా చెబుతున్నారు. ఈ నీటిని తాగడం వల్ల జ్వరాలు, విరేచనాలు, వాంతులు, చర్మ వ్యాధులు వంటి అనేక రకాల అనారోగ్య సమస్యలు ఎదురవుతున్నాయని బాధితులు వాపోతున్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు ఎక్కువగా అనారోగ్యానికి గురవుతున్నారని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు.




మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రతి ఇంటికి స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం భారీగా నిధులు వెచ్చించినప్పటికీ, నిర్వహణలోని నిర్లక్ష్యం వల్ల పథకం లక్ష్యం నెరవేరడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. ట్యాంక్‌ల క్లీనింగ్, పైపులైన్ల నిర్వహణ, నీటి నాణ్యత విషయంలో అధికారుల పర్యవేక్షణ పూర్తిగా లేకపోయిందని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

గ్రామపంచాయతీల పరిధిలో తక్షణమే వాటర్ ట్యాంక్‌లను శుభ్రపరచి, క్లోరినేషన్ చేపట్టి, నీటి నాణ్యతను నిరంతరం పరీక్షించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. సమస్యపై ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోకపోతే, ఆందోళన కార్యక్రమాలు చేపడతామని గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు. ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని మిషన్ భగీరథ తాగునీటి సరఫరాపై తక్షణమే చర్యలు అవసరమని ప్రజలు కోరుతున్నారు.

**నూతన సర్పంచ్ వల్ల న్యాయం జరిగేన...?**

గ్రామపంచాయతీల్లో ఇటీవల బాధ్యతలు చేపట్టిన కొత్త సర్పంచ్‌ల వల్ల త్రాగునీటి సమస్యకు పరిష్కారం లభిస్తుందనే ఆశను ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. మిషన్ భగీరథ తాగునీటి సరఫరాలో ఉన్న లోపాలను కొత్త సర్పంచ్‌లు గుర్తించి, వాటర్ ట్యాంక్‌ల క్లీనింగ్, పైపులైన్ల మరమ్మతులు, నీటి నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఇప్పటి వరకు నిర్లక్ష్యం వల్ల ఎదురైన ఇబ్బందులకు ఇకనైనా ముగింపు పలుకుతారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. త్రాగునీరు ప్రతి ఒక్కరి మౌలిక హక్కు కావడంతో, కొత్త సర్పంచ్‌లు బాధ్యతాయుతంగా పనిచేసి ప్రజలకు న్యాయం చేస్తారని గ్రామస్తులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు....




**డాక్టర్ రవితేజ డి డి 9 వార్త వివరణ కోరగా..**

డాక్టర్ రవితేజ వారు మాట్లాడుతూ.. కలుషితమైన నీటిని తీసుకోవడం వల్ల అనేక రకాల ఆరోగ్య సమస్యలు ఏర్పడతాయని తెలిపారు. ముఖ్యంగా మురికి నీటిలో బ్యాక్టీరియా, వైరస్ ఉండే అవకాశం ఎక్కువగా ఉండటంతో జ్వరాలు, విరేచనాలు, వాంతులు, టైఫాయిడ్, చర్మ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందన్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణులు ఎక్కువగా ప్రభావితమయ్యే అవకాశం ఉందని తెలిపారు . త్రాగునీటిని తప్పనిసరిగా మరిగించి లేదా శుద్ధి చేసుకున్న తర్వాతే ఉపయోగించాలని సూచించారు. అధికారులు నీటి నాణ్యతపై , ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ రవితేజ వివరించారు...

# మేడారం జాతర ను విజయవంతం చేయాలి

- **మేడారం వచ్చే భక్తులకు ఇబ్బందులు కలకుండా చూడాలి**
- **ట్రాఫిక్ మీద ప్రత్యేక శ్రద్ధ వహించాలి**
- **మల్టీ జోన్ ఐజి చంద్రశేఖర్ రెడ్డి**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

వచ్చే మేడారం జాతర 2026 ను సమర్థవంతంగా నిర్వహించాలని మల్టీ జోన్ ఐజి చంద్రశేఖర్ రెడ్డి ఐపిఎస్ అధికారుల సమీక్ష సమావేశం సందర్భంగా అధికారులను ఆదేశించారు. మొదటగా మేడారం ఆలయ ప్రాంగణం లో జరుగుతున్న అభివృద్ధి పనులను గురించి ఆరా తీసి, త్వరితగతిన అభివృద్ధి పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.



తదనంతరం ఏర్పాటుచేసిన అధికారుల సమీక్ష సమావేశంలో ఐజి మాట్లాడుతూ రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే మహా జాతరకు లక్షలాది ప్రజలు తరలివస్తారని, దానికనుగుణంగా పార్కింగ్ సౌకర్యాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఎంతో దూరం నుండి భక్తులు వస్తారని వారికి దర్శనం సాఫీగా జరిగేలా తగిన బందోబస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గత జాతరలో పనిచేసిన అనుభవం ఉన్న అధికారులు ఆయా జోన్ లలో, సెక్టార్ లలో తిరిగి పని చేయాలని సూచించారు. జాతరకు ఎంత సిబ్బంది అవసరమైతే అంత మందిని తీసుకోవాలని, ప్రజల కోసం కలిపి ఏర్పాటు చేసే బందోబస్తుకు వెనకాడొద్దని అధికారులను ఆదేశించారు.

మేడారం జాతర సందర్భంగా ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచన చేశారు. ఎట్టి పరిస్థితులను ట్రాఫిక్ జామ్ కాకుండా తగిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జాతరకు వచ్చి వెళ్లే వాహనాల దారి మళ్లింపు విషయమై ముందస్తు ప్రణాళికలు రచించాలని అధికారులను ఆదేశించారు. ఇట్టి సమీక్ష సమావేశంలో రామగుండం సిపి అంబర్ కిషోర్ఝా ఐపిఎస్, వరంగల్ సిపి సన్ ప్రీత్ సింగ్, కరీంనగర్ సిపి గౌస్ ఆలం ఐపిఎస్, మహబూబాబాద్ ఎస్పీ డాక్టర్ శబరిష్ పి ఐపిఎస్, భూపాలపల్లి ఎస్పీ సంకీర్త్ ఐపీఎస్, రాజన్న సిరిసిల్ల ఎస్పీ మహేష్ గీతే బాబాసాహెబ్ ఐపిఎస్, అడిషనల్ ఎస్పీలు, ఏఎస్పీలు, డీఎస్పీలు తదితరులు పాల్గొన్నారు.

# మాంజా పంజా. తస్మాత్ జాగ్రత్..

- **మియాపూర్ చందానగర్ ప్రధాన రహదారి, మాదాపూర్, హైటెక్ సిటీ, కూకట్‌పల్లి, గచ్చిబౌలి వంటి ప్రాంతాల్లో కలకలం**



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిడి99 వార్త(డిసెంబర్02)...**

నైలాన్ చైనీస్ మాంజా, గాజు లేదా లోహంతో కోటింగ్ చేసిన పదునైన దారాల వినియోగం వల్ల రాష్ట్రంలోని ఇటీవల వరుస ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఆకాశంలో ఎగిరే గాలిపటం ఆనంద హేతువైతే, అదే రోడ్డుపై పడే మాంజా దారం మృత్యవకు కారణం అవుతోంది. ఇది శోచనీయం.మనుషులు, జంతువులు, పక్షుల ప్రాణాలకు ముప్పుగా పరిణమిస్తోంది.సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మియాపూర్ చందానగర్ ప్రధాన రహదారి, మాదాపూర్, హైటెక్ సిటీ, కూకట్ పల్లి, గచ్చిబౌలి వంటి ప్రాంతాల్లో ఇటీవలి కాలం లో ద్విచక్ర వాహనదారుల మెడలకు చైనీస్ మాంజా చిక్కి తీవ్ర గాయాలపాలైన ఘటనలు కలకలం రేపాయి.బాలానగర్ రహదారిపై ట్రాఫిక్ మధ్యలో ద్విచక్ర వాహనదారుడి మెడకు దారం తగలడం వలన మెడకు తీవ్ర గాయమయ్యింది. అపార్ట్ మెంట్లు, మేడలపై నుంచి గాలిపటాలు ఎగురవేయడం కారణంగా మాంజా చెట్ల కొమ్మలకు, విద్యుత్ తీగలకు చిక్కి రోడ్డుపై వేలాడటం కారణం గా ప్రమాదాలకు దారి తీస్తోంది.

చైనీస్ మాంజా నైలాన్, సింథటిక్ ఫైబర్‌తో తయారవడంతో పాటు గాజుపొడి, లోహచూర్ణం పూత ఉండటంతో అత్యంత పదునుగా, ప్రమాదకరంగా మారుతోంది. ఈ మాంజా ఒక్క సారిగా వేగంగా మెడకు చుట్టుకుంటే తీవ్ర రక్తస్రావం జరిగి ప్రాణాపాయం ఏర్పడే ప్రమాదం ఉంది.

**మూగజీవాలకూ ముప్పే..**

మానవులకే కాదు, పక్షులు, ఇతర మూగజీవలకూ ఈ మాంజా వల్ల తీవ్రంగా నష్టపోతున్నాయి. పిచ్చుకలు, కాకులు, గద్దలు, రెక్కలకు దారాలు చిక్కి ఎగరలేక మృతి చెందుతున్న ఘటనలు నమోదవుతున్నాయి. వీధి కుక్కలు, పశువుల కాళ్లకు దారాలు చుట్టుకుని గాయాలవుతున్నాయి .ఈ పరిస్థితుల నేపథ్యంలో ప్రజల భద్రత దృష్ట్యా మాంజా అమ్మినా, వినియోగించినా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని సైరాబాద్ పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు.

సైబరాబాద్ లో ఈ సంవత్సరం చైనీస్ మాంజా విక్రయదారులపై 53 కేసులు నమోదయ్యాయి.

**సైబరాబాద్ పోలీసుల సూచనలు..**

చైనీస్ మాంజా, నైలాన్, గాజు లేదా మెటల్ కోటింగ్ ఉన్న చైనీస్ మాంజాను అమ్మవద్దు, కొనవద్దు.కాటన్ దారాలనే ఉపయోగించాలి.చైనీస్ మాంజా విక్రయం, నిల్వ, రవాణా చట్టవిరుద్ధమని గుర్తుంచుకోవాలి.ఇంటి పైకప్పులు, టెర్రస్ ల పై గాలిపటాలు ఎగరవేసేటప్పుడు అదనపు జాగ్రత్తలు తప్పనిసరి. గోడ అంచులు లేని మిద్దె పై నుంచి కింద పడే ప్రమాదాలు పొంచి ఉన్నాయి.

పిల్లలు గాలిపటాలు ఎగరవేసే సమయంలో ప్రమాదాలు జరగకుండా తల్లిదండ్రులు లేదా పెద్దలు తప్పనిసరిగా పర్యవేక్షించాలి.రోడ్లు, ప్రధాన రహదారులు, ట్రాఫిక్ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో గాలిపటాలు ఎగరవేయకూడదు.

విద్యుత్ లైన్లు, ట్రాన్స్ ఫార్మర్లు, సెల్ టవర్ల సమీపంలో గాలిపటాలు ఎగరవేయడంప్రమాదకరం.విస్తృతమైన బహిరంగ ప్రదేశాలు, మైదానాలను మాత్రమేగాలిపటాలుఎగురవేయడానికి అనువైనవి.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. తద్వారా ప్రమాదలను కొంతవరకు నివారించవచ్చు.రోడ్డుపై వేలాడుతున్న గాలిపటాల దారాలు కనిపిస్తే వెంటనే జీహెచ్ఎమ్సీ అధికారులకు సమాచారం ఇవ్వాలి.తెగిపోయిన గాలిపటాల దారాలను రోడ్లు, చెట్లపై కనిపిస్తే సురక్షితంగా సేకరించి జాగ్రత్తగా డిస్పోజ్ చేయాలి. చెట్లపై లేదా విద్యుత్ తీగలపై చిక్కుకున్న దారాలను స్వయంగా తొలగించే ప్రయత్నం చేయకూడదు.వాహనదారులు గాలిపటాల సీజన్‌లో మితవేగంతో ప్రయాణించాలి. చిన్న పిల్లలను రోడ్లపై లేదా జనసాంద్రత ఉన్న ప్రాంతాల్లో గాలిపటాలు ఎగరవేయడానికిఅనుమతించకూడదు.చైనీస్ మాంజా విక్రయిస్తున్నట్లు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారంఅందించాలి.చట్టవిరుద్ధంగా చైనీస్ మాంజా వినియోగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని గుర్తుంచుకోవాలి...

# షాద నగర్ ఆంధ్రజ్యోతి ఆధ్వర్యం లో ముత్యాల ముగ్గుల పోటీలు

- **కరపత్రాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**
- **బుగ్గారెడ్డి గార్డెన్ వేదికగా జనవరి 4న ఆదివారం కార్యక్రమం..**
- **గెలుపొందిన ముగ్గురికి ప్రత్యేక బహుమతులు, పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కన్సోలేషన్ బహుమతి**



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిడి99 వార్త(డిసెంబర్02)...**

షాద నగర్ ఆంధ్రజ్యోతి ఆధ్వర్యం లో ముత్యాల ముగ్గుల పోటీలు లో అవకాశం కల్పిస్తుంది. ఇందులో భాగంగా సంక్రాంతి ముగ్గుల పోటీలను ఈ నెల నాలుగో తేదీ షాద్ నగర్ పట్టణంలోని బుగ్గారెడ్డి గార్డెన్ లోనిర్వహించనుంది. ఇందుకు సంబంధించిన కరపత్రాలను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ విడుదల చేశారు. ఆంధ్రజ్యోతి ఇన్చార్జ్ టంగుటూరి సంజయ్ కుమార్, సీనియర్ జర్నలిస్ట్ లు లట్టుపల్లి మోహన్ రెడ్డి, భవాని వేణుగోపాల్, అదేవిధంగా కాంగ్రెస్ నాయకులు రఘు,చెంది తిరుపతిరెడ్డి,అగ్గనూర్ బస్వం, మాజీ జెడ్పీటీసీ వెంకట్రాంరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్, లైబ్రేరియన్ రాజు, ఎమ్మె సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

**వచ్చేసింది ముగ్గుల పండుగ**

జనవరి 4వ తేదీన షాద్ నగర్ పట్టణంలోని బుగ్గారెడ్డి గార్డెన్స్ లో ముత్యాల ముగ్గుల పోటీ ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో చేపట్టనున్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ శతాబ్ది టౌన్షిప్ ప్రైవేట్ లిమిటెడ్ వారి సహకారంతో జరగనున్న మహిళలు పెద్ద ఎత్తున హాజరుకావాలని తగిన బహుమతులు పొందాలని ఆంధ్రజ్యోతి పీసీ ఇంచార్జ్ సంజయ్ కుమార్, లట్టుపల్లి మోహన్ రెడ్డి, భవాని వేణుగోపాల్ ఒక ప్రకటనలో కోరారు. సంక్రాంతి కలంత ముగ్గుల్లోనే కనిపిస్తుందని ఆ ముగ్గుల కలంత వేలికొనలోనే దాగి ఉంటుందనీ ఆ అద్భుత కళకు ఆంధ్రజ్యోతి ఏబీఎన్ నీరాజనం పడుతుందని తెలిపారు. ముత్యాల ముగ్గుల పోటీలో ప్రథమ బహుమతి 6వేలు నగదు, ద్వితీయ బహుమతి 400 నగదు, తృతీయ బహుమతి మూడువేల రూపాయలు నగదు విజేతలకు అందజేయునట్లు వివరించారు. పోటీలో పాల్గొన్న వారికి ప్రతి ఒక్కరికి కన్సోలేషన్ బహుమతి ఇవ్వబడుతుందని పేర్కొన్నారు.

**నిబంధనలు..**

విద్యార్థినిలు మహిళలు మాత్రమే పాల్గొనాలి, ముగ్గులకు కావలసిన రంగులు వగైరా పోటీదారులే తెచ్చుకోవాలి, ముగ్గు వేయడానికి కేటాయించిన సమయం రెండు గంటలు మాత్రమే,చుక్కల ముగ్గులకు ప్రాధాన్యత ఇవ్వబడును. ముత్యాల ముగ్గుల పోటీలో పాల్గొన్న వారు జనవరి మూడవ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపే ఈ క్రింది సెల్ నెంబర్లకు ఫోన్లు చేసి తమ పేర్లను నమోదు చేసుకోవాలని వారు కోరారు. టి సంజయ్ కుమార్ 9866814961, ఎల్ మోహన్ రెడ్డి 9440645455, శేఖర్ యాదవ్ 9494828646, రామచంద్రయ్య 9390251506, భవాని వేణుగోపాల్ 98485680 89, రవికుమార్ 9908 991315, మల్లేష్ 9705277052, వెంకటేష్9866951343,చందు ఏబీఎన్ 9866 551718 నంబర్లకు ఫోన్లు చేసి పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.

# ప్రతి రైతుకు ఒక గుర్తింపు నంబరు

- **జిల్లా వ్యవసాయ అధికారి**
- **సురేష్ కుమార్**



**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ములుగు జిల్లా రైతు సోదరులకు తెలియజేయునది ఏమనగా కేంద్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన ఫార్మర్ రిజిస్ట్రీ అనగా ప్రతి రైతుకి ఒక గుర్తింపు నెంబరు కేటాయించుటకు నిర్ణయించినది. దీనికిగాను పట్టాదారు పాసుబుక్కున ప్రతి ఒక్క రైతు తమ సమీప మీసేవ కేంద్రంలో గాని లేదా వ్యవసాయ విస్తీర్ణ అధికారిని గాని సంప్రదించి ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేసుకోవాల్సిందిగా కోరుతున్నాము.

అదేవిధంగా యాసంగి పంటలకు సంబంధించి ములుగు జిల్లాకు కావలసినటువంటి యూరియా సరఫరా చేయుటకు ప్రభుత్వపరంగా వ్యవసాయ శాఖ పరంగా అన్ని ఏర్పాటు చేయడం జరిగింది కావున రైతులు ఆందోళన చెందవద్దని మరొక్కసారి కోరుకుంటున్నాం.




# ఈజీఎస్ పనుల పర్యవేక్షణ బృందం

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా వెంకటాపూర్ మండలంలో 2024 25 ఆర్థిక సంవత్సరానికి గాను 373 పనులు చేయగా నాలుగు కోట్ల నలభై ఒక్క లక్షలు కూలీల పేరుమీద మరియు 23 లక్షల 20వేల రూపాయలు మెటీరియల్ పేరు మీద గ్రామ పంచాయతీలకు చెల్లించడం జరిగినది మరియు పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ ద్వారా 30 పనులకు గాను రెండు కోట్ల 38 లక్షల రూపాయలు వివిధ కాంట్రాక్టర్లకు చెల్లించడం జరిగినది పనులపై 16వ విడత సామాజిక తనిఖీ గత నెల 22వ తారీకు నుంచి 31 వ తారీఖు వరకు 23 గ్రామపంచాయతీలో తనిఖీ బృందం పనులను పర్యవేక్షించి గ్రామస్తులను వేతనాల వివరాలు అందినవా లేదా అన్న విషయాలపై పూర్తి తనిఖీ చేసి అన్ని గ్రామ పంచాయతీలలో గ్రామసభ నిర్వహించిన తర్వాత ఈ రోజు మండల కార్యాలయంలో ప్రజా వేదిక కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఇట్టి తనిఖీలు రూపాయలు Rs.88,354/ రూపాయలు పెనాల్టీ మరియు రికవరీలు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో డిసైడింగ్ ఆఫీసర్ గా డిఆర్డిఓ శ్రీనివాస సార్ అడిషనల్ డిఆర్డిఓ కృపాకర్ ,గౌరవ ఎంపీడీవో మూడు రాజు క్వాలిటీ కంట్రోల్ ధరమ్ సింగ్ అంబుడ్స్ పర్సన్ బానోతు రాజు విజిలెన్స్ భవిసింగ్ సోషల్ ఆడిట్ ఎస్టిఎం అజయ్ సార్ ఎస్ఆర్పి రంజిత్ గారు మల్లంపల్లి మండల ఏపీవో నారగోని సునీత, స్థానిక వెంకటాపూర్ ఏపీవో మాలోత్ రాజు, ఇంజనీరింగ్ కన్సల్టెంట్ సురేష్ పాల్గొన్నారు.



DD9 Vaartha
శనివారం
03-01-2026



# ప్రగళ్లపల్లిలో 144 మంది వితంతువులకు చీరలు, దుప్పట్లు పంపిణీ

**వాజేడు జనవరి 2 (డీడీ9 వార్త):**

ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోని ప్రగళ్లపల్లి గ్రామంలో గ్రేస్ సర్వీస్ సొసైటీ, ఖమ్మం వారి ఆధ్వర్యంలో 144 మంది వితంతు మహిళలకు చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మురుమూరు గ్రామపంచాయితీ సర్పంచ్ మడకం సుభద్ర, పంచాయితీ కార్యదర్శి కార్తీక్ హాజరై, వారి చేతుల మీదుగా పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అవసరంలో ఉన్నవారికి సేవ చేయడం గొప్ప మానవత్వమని, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని గ్రామాల్లో నిర్వహించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఏరియా లీడర్ పాస్టర్, ముప్పిరి దామోదర్, పాస్టర్ కంతి శ్యామ్, యాకోబు, స్టీఫెన్‌తో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

# పేద కుటుంబం నుంచి వైద్యురాలిగా

**మంథని, జనవరి 2 (డిడి 9 వార్త);**



కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన డాక్టర్ శ్రీహర్ష ప్రియదర్శిని వైద్య అభ్యాసం పూర్తి చేసుకున్నారు.

2021లో ఎంట్రన్స్ రాసి బి హెచ్ ఎంఎస్ లో పూర్తిచేసి పట్టాపుచ్చుకున్నారు. కమాన్ పూర్ గ్రామానికి చెందిన మట్ట మల్లేష్–శారద దంపతులకు ఇద్దరూ కూతుర్లు ఉన్నారు. ఇందులో పెద్ద కూతురు శ్రీ హర్ష ప్రియదర్శిని వైద్య విద్యాభ్యాసం కోసం ఎంట్రెన్స్ రాసి ర్యాంకు సాధించి ఉచితంగా బిహెచ్ఎంఎస్ విద్యను జియర్ ఇంటిగ్రేటెవి మెడికల్ సర్వీసెస్లో హోమియోపతి కళాశాల ముచ్చింతల్ హైదరాబాద్లో పూర్తి చేశారు. గత నాలుగున్నర సంవత్సరాలుగా వైద్య విద్యాభ్యాసం చేసి ఆమె పూర్తి చేశారు. తల్లిదండ్రులు ప్రైవేట్ లో చిన్న ఉద్యోగులు దీంతో వారు తమ పెద్ద కూతురును డాక్టర్ చేయాలని ఉద్దేశంతో చదివించి సఫలీకృతులయ్యారు. శ్రీ హర్ష ప్రియదర్శిని పట్టుదలతో చదివి డాక్టర్ అయ్యారు. తాను పేదలకు ఉచితంగా వైద్యం చేస్తానని పేర్కొన్నారు.

# ఈత చెట్టు మీద నుండి జారిపడ్డ గీత కార్మికునికి తీవ్ర గాయాలు..

**మంథని, జనవరి 2 (డిడి 9 వార్త);**

పేరా పల్లికి చెందిన తోడేటి చిన్న కనకయ్య అనే గీత కార్మికుడు ప్రమాదవశాత్తు చెట్టు పైనుండి పడి గాయాల పాలయ్యాడు. వివరాలకు వెళితే కమాన్ పూర్ మండలం పేరపల్లి గ్రామానికి చెందిన గీత కార్మికుడు తోడేటి చిన్న కనకయ్య గీత వృత్తిలో భాగంగా గురువారం సాయంత్రం ఈత చెట్టు ఎక్కి కల్లు గీసే క్రమంలో ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడగా అది గమనించిన తోటి గీతా కార్మికులు హుటాహుటిన పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. చెట్టుపైనుండి కిందపడిన గీత కార్మికునికి ప్రభుత్వపరంగా ఎక్స్గ్రేషియా ఇప్పించి కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామ సర్పంచ్ బొంగోని సదయ్యపేరపల్లి గీత కార్మికులు కోరారు.



# అభివృద్ధికి మారుపేరు శ్రీధర్ బాబు

**మంథని, జనవరి 2 (డిడి 9 వార్త);**

మంథని నియోజకవర్గ అభివృద్ధికి మారుపేరు దుద్దిళ్ల శ్రీధర్ బాబు అని కమాన్ పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు అన్నారు. కమాన్ పూర్ మండలం గుండారం గ్రామ శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయాన్నికి ధూప దీప నైవేద్యానికి రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మంజూరు చేయించారు. దీంతో శుక్రవారం రోజున కమాన్ పూర్ మండలం గుండారం గ్రామ టప్ప వద్ద కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పిడుగు శంకర్ ఆధ్వర్యంలో శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకాన్ని చేశారు. ఈ సందర్భంగా వైనాల రాజు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని మంథని కి ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిన ఘనత దుదిల్ల కుటుంబానికి చెందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆకుల ఓదెలు, అడబాల చంద్రయ్య, ఉప సర్పంచ్ అంబీరు రాజేందర్, ఆంజనేయ స్వామి ఆలయ ధర్మకర్తలు దండే సదయ్య, అరిష ఎల్లయ్య, మరియు వార్డు సభ్యుడు



దామెర దేవయ్య, పిడుగు సదయ్య, వి ఎస్ ఎస్ రాజేష్, ముకుంద శ్రవణ్,ముధం కొమురయ్య,పిడుగు పోచమల్లు, గరిగంటి సదయ్య, సింగం అశోక్, వడ్లకొండ అభిరామ్, తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి అభిషేక కార్యక్రమంలో వీర్లపల్లి శంకర్

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి**
**డిడి99 వార్త(డిసెంబర్02)...**

షాద్ నగర్ పట్టణంలో శుక్రవారం నాడు ఉదయం 6 గంటలకు మణికంఠ స్వామికి పంచామృతాభిషేక కార్యక్రమంలో పాల్గొన్నారు.శ్రీ శివమారుతి గీతా అయ్యప్ప మందిరంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపడుతున్న ఆయన ఈ సందర్భంగా ఉదయం పూజా కార్యక్రమాలలో పాలుపంచుకున్నారు.ఈ సంధర్భంగా ఆలయ నిర్వాహకులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.విగ్నేశ్వరునికి అర్చన, శివునుకి అభిషేకం,తదుపరి మణికంఠస్వామికి పంచామృతభిషేకం, అనంతరం అర్చకులు ఆశీర్వచనాలు అందించారు.ఆలయ కమిటీ అధ్యక్షుడు లష్కర్ ఆంజనేయులు ,ప్రధాన కార్యదర్శి రేటికల్ నందీశ్వర్, కోశాధికారి దాస కృష్ణయ్య, కాంగ్రెస్ నాయకులు అగ్గనూరుబస్వమప్ప,మాణిక్యం,అంతటి కోటిలింగం స్వామి,ఎలగని వెంకటేష్ స్వామి,రేణుకుంట్ల రాజేష్ స్వామి,శ్రీను స్వామి,కీర్తన్ స్వామి,ప్రణయ్ స్వామి,నరేష్ స్వామి,నటరాజ్ స్వామి, శివ స్వామి,కార్తీక్ స్వామి,రవి గౌడ్ స్వామి,తదితరులు పాల్గొన్నారు...



# వేస్ట్ టు వెల్త్ ఎగ్జిబిషన్‌లో మంథని బాలికల పాఠశాల విద్యార్థినులకు ద్వితీయ బహుమతి

**మంథని జనవరి 2 (డిడి 9 వార్త);**

నేషనల్ గ్రీన్ కోర్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేస్ట్ టు వెల్త్ ఎగ్జిబిషన్‌లో మంథని బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతిని గెలుచుకున్నారు. బేగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈరోజు నిర్వహించిన ఈ కార్యక్రమంలో మంథని బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు సాయి దివ్య మనస్విని (8వ తరగతి), అనన్య (8వ తరగతి), కీర్తన ప్రియా (9వ తరగతి), అక్షయ (9వ తరగతి) పాల్గొన్నారు. వ్యర్థ పదార్థాలను ఉపయోగకరమైన వస్తువులుగా మార్చి వాటిని ఎలా వినియోగించుకోవచ్చో చక్కగా ప్రదర్శించడంతో జడ్జీలతో పాటు ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్నారు. ఈ ప్రదర్శనకు గాను వారు ద్వితీయ బహుమతిని కైవసం చేసుకున్నారు.

జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన




విద్యార్థినులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుమలతతో పాటు ఉపాధ్యాయులు అభినందించారు.

# ఉదయం వేళల్లో వాహనదారులు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలి

**డిడి 9 వార్త మహబూబాబాద్ జిల్లా బ్యూరో జనవరి 2:**

ఉదయం వేళల్లో మహబూబాబాద్ జిల్లాలో పొగమంచు తీవ్రంగా ఏర్పడుతున్న నేపథ్యంలో వాహనదారులు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని జిల్లా ఎస్పీ డా. శబరీష్ సూచించారు.పొగమంచు కారణంగా దృశ్యమానత తగ్గి రోడ్డు ప్రమాదాల ప్రమాదం అధికంగా ఉంటుందని, అందువల్ల వాహనాలు నడిపేటప్పుడు నెమ్మదిగా ప్రయాణించడంతో పాటు తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ తెలిపారు.

**ఈ సందర్భంగా ప్రజలకు సూచనలు:**

- పొగమంచు ఉన్న సమయంలో వేగం తగ్గించి వాహనం నడపాలి.
- హెడ్లైట్స్, ఫాగ్ లైట్స్ తప్పనిసరిగా ఉపయోగించాలి.
- వాహనాల మధ్య తగిన దూరం పాటించాలి.
- అనవసరంగా ఓవర్‌టేక్ చేయరాదు.
- మద్యం సేవించి వాహనం నడపకూడదు.
- ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలి.
- వాహనం నడుపుతున్నప్పుడు మొబైల్ ఫోన్ వినియోగించరాదు.

ప్రమాదాలను నివారించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, పోలీసు శాఖకు సహకరించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.



# కేఎల్ఆర్ కళాశాల బస్సుకు ప్రమాదం

విద్యాసంస్థల యాజమాన్యాల నిర్లక్ష్య వైఖరిని బహిర్గతం చేస్తున్నాయి. ఫిట్‌నెస్ సర్టిఫికెట్ లేని, సాంకేతిక లోపాలతో ఉన్న వాహనాలను నిర్భయంగా రోడ్లపైకి దింపుతూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. స్టీరింగ్ లాక్ అవ్వడం, బ్రేక్ ఫెయిల్యూర్ వంటి ప్రమాదకర లోపాలపై ముందస్తు తనిఖీలు చేయకపోవడం వల్లే అనేక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయన్న విమర్శలు వస్తున్నాయి.ఇలాంటి పరిస్థితుల్లో ఆర్టీఓ అధికారులు క్రమం తప్పకుండా తనిఖీలు చేపట్టి కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉన్నప్పటికీ, ఆ బాధ్యతను విస్మరిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. తనిఖీల పేరుతో మామూళ్లకు అలవాటు పడుతూ నిబంధనల అమలును కాగితాలకే పరిమితం చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రమాదం జరిగిన తర్వాత మాత్రమే కదిలే పరిపాటిగా అధికార యంత్రాంగం మారిపోవడం పట్ల తల్లిదండ్రుల్లో భయం, ఆందోళన పెరుగుతోంది.లాభాలకే ప్రాధాన్యం ఇస్తూ విద్యార్థుల భద్రతను పక్కన పెట్టిన యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రతి స్కూల్ బస్సును సమగ్రంగా తనిఖీ చేసి ఫిట్‌నెస్ లేని వాహనాలను వెంటనే రోడ్లపై నుంచి తొలగించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు మేలుకొని కఠిన తనిఖీలు చేపట్టి విద్యార్థుల ప్రాణాలకు భరోసా కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అభిప్రాయం వ్యక్తమవుతోంది.







- 60 మంది విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం
- కృష్ణసాగర్ అటవీ మార్గంలో కేఎల్ఆర్ బస్సు పల్టీ..
- కళాశాల నిర్లక్ష్యానికి ప్రత్యక్ష సాక్ష్యం డ్రైవర్
- ఆర్టీవో నిద్రపోతే విద్యార్థుల రక్తం రోడ్డెక్కుతోంది..
- పర్మిట్ ఉందా? ఫిట్నెస్ ఉందా? ప్రశ్నలే మిగిలాయి..
- నిర్లక్ష్యంపై చర్యలు లేకుంటే ప్రమాదాలు పరిపాటవుతాయి



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, జనవరి 02, డీడీ9 వార్త**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం కృష్ణసాగర్ అటవీ ప్రాంతంలో సోమవారం ఉదయం చోటు చేసుకున్న ఘోర రోడ్డు ప్రమాదం జిల్లావ్యాప్తంగా తీవ్ర కలకలం రేపింది. పాల్వంచ కేఎల్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థుల బస్సు అదుపుతప్పి పల్టీ కొట్టడంతో అందులో ప్రయాణిస్తున్న సుమారు 60 మంది విద్యార్థులు గాయాల పాలయ్యారు. ప్రాణాలతో బయటపడిన వారిని స్థానికులు తమ ప్రాణాలను పణంగా పెట్టి వేరే వాహనాల్లో ఆస్పత్రులకు తరలించడంతో పెను విషాదం తప్పింది. అయితే ఈ ప్రమాదం అనుకోకుండా జరిగిందికాదు...ముందే ఊహించబడిన ప్రమాదమని డ్రైవర్లే బహిరంగంగా చెబుతున్నారు. బస్సు స్టీరింగ్ లాక్ అవుతుందని పలుమార్లు యాజమాన్యాన్ని హెచ్చరించినా, మరమ్మతులు చేయకుండా నిర్లక్ష్యం చేసిన కారణంగానే ఈ దుర్ఘటన జరిగిందని వారు స్పష్టంగా పేర్కొంటున్నారు. ఇది యాజమాన్యపు నేరపూరిత నిర్లక్ష్యానికి ప్రత్యక్ష సాక్ష్యంగా మారింది. విద్యార్థుల ప్రాణాలను బస్సులో పెట్టి యాజమాన్యం వ్యాపార ప్రయోజనాలకు ఉపయోగించుకోవడం ఎంతవరకు న్యాయమని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఒక విద్యాసంస్థకు చెందిన బస్సులో ఉండాల్సిన ఫిట్నెస్ సర్టిఫికెట్, సీసీటీవీ కెమెరాలు, జీపీఎస్ ట్రాకింగ్ వ్యవస్థ, ఫైర్ ఎక్స్‌టింగ్విషర్, ఫస్ట్‌ఎయిడ్ బాక్స్ వంటి కనీస భద్రతా నిబంధనలు అమలులో ఉన్నాయా అనే అనుమానాలు ఇప్పుడు బహిరంగంగా వినిపిస్తున్నాయి. ఇంకా బస్సు పర్మిట్ చెల్లుబాటులో ఉందా, డ్రైవర్‌కు ట్రాన్స్‌పోర్ట్ బ్యాడ్జ్ ఉందా, వేగ నియంత్రణ పరికరం పనిచేస్తుందా అన్న అంశాలపై కూడా స్పష్టత ఇవ్వాల్సిన బాధ్యత ఆర్టీవో అధికారులపై పడింది. ప్రతి ఆరు నెలలకు ఒకసారి నిర్వహించాల్సిన ఫిట్నెస్ తనిఖీలు, అకడమిక్ సంవత్సరం ప్రారంభంలో చేయాల్సిన స్పెషల్ డ్రైవ్‌లు వాస్తవంగా జరిగాయా లేదా అన్నది విచారణకు నోచుకోవాల్సిన అంశమే. ఈ ఘటనపై మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు తీవ్రంగా స్పందించారు. విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడిన కళాశాల యాజమాన్యం పూర్తి బాధ్యత వహించాల్సిందేనని, నిర్లక్ష్యంపై కఠిన చర్యలు తీసుకోకపోతే రాబోయే రోజుల్లో ఇలాంటి ప్రమాదాలు మరింత పెరిగిపోతాయని ఆయన హెచ్చరించారు. జిల్లాలో ఇప్పటికే అనేకసార్లు విద్యార్థుల బస్సులతో ప్రమాదాలు చోటు చేసుకున్నప్పటికీ, ఇప్పటికీ పాలక వ్యవస్థ కళ్లు తెరవకపోవడం దురదృష్టకరమని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రమాదం తర్వాతైనా యాజమాన్యాలపై, అలాగే తనిఖీల్లో అలసత్వం చూపుతున్న ఆర్టీవో అధికారులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోకపోతే, తదుపరి ప్రమాదానికి బాధ్యత ఎవరిదో ప్రశ్నార్థకమేనని జిల్లా వాసులు హెచ్చరిస్తున్నారు.

**ఆర్టీవో అధికారులు తనిఖీలు ముమ్మరం చేయాలి..**

జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పాఠశాలల, కళాశాలల బస్సులను తనిఖీ చేయాలని విద్యార్థులు తల్లిదండ్రుల నుండి విజ్ఞాపనలు వస్తున్నాయి. విద్యాసంస్థల బస్సుల కారణంగా ప్రమాదాలు జరగకుండా ఆర్టీవో అధికారులు వెంటనే కఠిన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు. ప్రతి స్కూల్ బస్సుకు తప్పనిసరిగా ఫిట్‌నెస్ పరీక్షలు నిర్వహించి సాంకేతిక లోపాలు ఉన్న వాహనాలను రోడ్లపైకి రాకుండా అడ్డుకోవాలి. డ్రైవర్లకు నిరంతర ఆరోగ్య పరీక్షలు, డ్రైవింగ్ నైపుణ్యాలపై ప్రత్యేక శిక్షణను తప్పనిసరి చేయాలి. బస్సుల్లో అవసరమైన భద్రతా పరికరాలు, అత్యవసర ద్వారాలు, ఫస్ట్‌ఎయిడ్ సదుపాయాలు ఉన్నాయా లేదా అన్నది తనిఖీ చేయాలి. తనిఖీల్లో లోపాలు బయటపడితే యాజమాన్యాలపై భారీ జరిమానాలు, లైసెన్సు రద్దు వంటి కఠిన చర్యలు తీసుకోవాలి. పాఠశాలల బస్సులపై అకస్మాత్తుగా తనిఖీలు నిర్వహించి భద్రతా ప్రమాణాల అమలును నిరంతరం పర్యవేక్షించాలి. ఈ చర్యల ద్వారా మాత్రమే చిన్నారుల ప్రాణాలకు పూర్తి భద్రత కల్పించవచ్చని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

## జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యునిగా జాడి ప్రభాకర్



**మంథని, జనవరి 2(డిడి 9 వార్త):**

పెద్దపల్లి ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యునిగా మంథని మండలం అరెంద గ్రామానికి చెందిన జాడి ప్రభాకర్‌ను నియమిస్తూ జిల్లా కలెక్టర్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. అట్టి నియమకు పత్రాన్ని ప్రభాకర్ కు జిల్లా సాంఘిక సంక్షేమ అభివృద్ధి అధికారి రవీందర్ అందజేశారు. ఎస్సీ ఎస్టీ చట్టాన్ని దుర్వినియోగపరిచిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునేలా కృషి చేస్తానని ప్రభాకర్ పేర్కొన్నారు. ఎస్సీ ఎస్టీల అభివృద్ధికి కట్టుబడి ఉంటానని, దళిత వర్గాల అభ్యున్నతికై కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. తన నియామకానికి సహకరించిన అధికారులకు ప్రభాకర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జాడి ప్రభాకర్ చేస్తున్న సేవలను గుర్తించి, రాష్ట్ర ప్రభుత్వం విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యునిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల మంథని మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## లైన్స్ క్లబ్ ద్వారా 5000 అందజేత




**మంథని, జనవరి 2 (డిడి 9 వార్త);**

కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామానికి చెందిన మృతురాలు నీళ్ల నర్సక్క కుటుంబానికి శుక్రవారం లైన్స్ క్లబ్ చైర్మన్ సాన రామకృష్ణారెడ్డి 5వేల రూపాయలను అందజేసి మానవత్వం చాటుకున్నారు. నిరుపేద అయిన న ర్సక్క గురువారం రాత్రి నర్సక్క కాలినడకన వెళ్తుండగా గుర్తుతెలియ ని వాహనం నరసక్కను ఢీకొట్టగా ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. విషయం తెలుసుకున్న సాన రామకృష్ణారెడ్డి తమ వంతుగా లైన్స్ క్లబ్ తరఫున 5000 రూపాయలను అందజేశారు. స్థానిక వివిధ నాయకులు మాజీ ఉపసర్పంచ్ పోల్ దాసరి సాయి కుమార్ బొమ్మగాని అనిల్ గౌడ్, చొప్పరి సంతోష్, తదితరులు మృతురాలి పార్థీకి దేహాన్ని సందర్శించారు. మా కుటుంబానికి సంతాపం వ్యక్తం చేశారు.



# నాగేపల్లి స్మశాన వాటిక వద్ద శుభ్రత..

**మంథని, జనవరి 2 (డిడి 9 వార్త);**

రామగిరి మండలం నాగేపల్లి గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యపై సర్పంచ్ కొండవేన దివ్య సుధాకర్ యాదవ్ వెంటనే స్పందించారు. గ్రామంలోని స్మశాన వాటిక వద్ద పేరుకుపోయిన మురుగును తొలగించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుని శుభ్రత కార్యక్రమాన్ని చేపట్టించారు. గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి మురుగు తొలగింపు పనులు పూర్తిచేయించడంతో పరిసర ప్రాంతం పరిశుభ్రంగా మారింది. ఈ చర్యలపై గ్రామస్తులు సర్పంచ్ సేవలను అభినందిస్తూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్రామ అభివృద్ధి, ప్రజల ఆరోగ్యం పట్ల సర్పంచ్ గారు చూపుతున్న చొరవ అభినందనీయమని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# జిల్లా స్థాయిలో ముత్తారం కస్తూర్బా బాలికల ప్రతిభ

**మంథని, జనవరి 2 (డిడి 9 వార్త);**

పెద్దపల్లి జిల్లా స్థాయిలో శుక్రవారం నిర్వహించిన వేస్టేజ్ టు వెల్త్ ఎగ్జిబిషన్‌లో ముత్తారం మండలం కస్తూర్బా బాలికల విద్యాలయం (కేజీబీవీ) విద్యార్థినులు ప్రతిభ చాటి ప్రశంసలు అందుకున్నారు. కేజీబీవీ బయోసైన్స్ సీఆర్టీ తోట రాధిక ఆధ్వర్యంలో 9వ తరగతి విద్యార్థినులు వేల్పుల కార్తిక, పాసికంటి రేనా, అలాగే 8వ తరగతి విద్యార్థిని కలవేన రిషిత జిల్లా స్థాయిలో ప్రథమ ప్రతిభ కనబరిచారు. పనికిరాని వ్యర్థ వస్తువులతో ఉపయోగకరమైన వస్తువులను తయారు చేసి ప్రదర్శించడంతో ఎగ్జిబిషన్‌కు వచ్చిన వారిని బాలికలు



విశేషంగా ఆకట్టుకున్నారు.

ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థినులను ఎంఈఓ హరిప్రసాద్, ఎన్‌జీసీఎస్ అంజని కుమార్, ఓదలు, కేజీబీఎస్ఓ స్వప్న అభినందించారు. బాలికల ప్రతిభ పట్ల ఉపాధ్యాయులు, అధికారులు హర్షం వ్యక్తం చేశారు.

# బాధిత కుటుంబాలకు పరామర్శ..

**మంథని, జనవరి 2 (డిడి 9 వార్త);**

ముత్తారం మండలం లోని అడవిశ్రీరంపూర్ గ్రామానికి చెందిన పాండవుల అంజలి, పరికిపండ్ల రాజమ్మ మృతి చెందగా వారి కుటుంబాలని పరామర్శించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొట్టే అన్నపూర్ణ ఉపేందర్, కమాన్పూర్ AMC వై చైర్మన్ మద్దెల రాజయ్య, యువజన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బక్కతట్ల వినీత్,ఉపసర్పంచ్ అనవేన హరిత తిరుపతి, వార్డు సభ్యులు లక్కం లక్ష్మీ ప్రభాకర్, సాద కోమలత స్వామి, విరగోని అజయ్,తుమ్మల సదానందం, దామ మదన్,సీనియర్ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొనారు.



# గ్రామపంచాయతీల్లో , రేషన్ షాపుల్లో ప్రధాని చిత్రపటం ఏర్పాటు చేయాలి..

- **ఎమ్మార్వో, ఎంపీడీవో లకు వినతి పత్రం.**
- **ప్రోటోకాల్ పాటించకుంటే ఆందోళన కార్యక్రమాలు చేపడతాం ...**
- **బిజెపి మండల అధ్యక్షుడు కొండు లక్ష్మణ్.**



**మంథని జనవరి 2 (డిడి 9 వార్త);**

తెలంగాణ రాష్ట్రంలోని అన్ని గ్రామపంచాయతీలో, రేషన్ షాపుల్లో దేశ ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటం ఏర్పాటు చేయాలని మండల ఎమ్మార్వో ఎంపీడీవో లకు రామగిరి మండల బిజెపి నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు కొండు లక్ష్మణ్ మాట్లాడుతూ గ్రామపంచాయతీలకు 80 శాతం నిధులు ఇస్తూ మరియు పేద ప్రజలకు ఉచిత రేషన్ బియ్యం పంపిణీ చేస్తుంది నరేంద్ర మోడీ ప్రభుత్వమే అని, కానీ తెలంగాణ ప్రభుత్వం గ్రామపంచాయతీలో రేషన్ షాపుల్లో నరేంద్ర మోడీ చిత్రపటం ఏర్పాటు చేయకుండా ప్రోటోకాల్ ని తుంగలో తొక్కుతుందని మండిపడ్డారు. ఈ రెండు శాఖలకు సంబంధం లేని మంత్రుల ఫోటోలు పెడుతూ ప్రధాని ప్రోటోకాల్ ని విస్మరిస్తే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. వెంటనే అన్ని గ్రామపంచాయతీల్లో రేషన్ షాపుల్లో ప్రధాని చిత్రపటం ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సొమ్ము కేంద్రానిది సోకు రాష్ట్ర ప్రభుత్వాన్ని అనే తరహాలో ఈ రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఇదంతా రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని రానున్న రోజుల్లో ప్రజలు ఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పబోతున్నారని ఆయన అన్నారు. ఇందిరమ్మ ఇళ్లలో కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న వాటాలా లెక్క చెప్పకుండా మొత్తం రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందని తప్పుడు ప్రచారం చేస్తున్నారని, పంచాయతీల్లో సర్పంచులు లేకపోవడం వల్ల 3000 కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం పెండింగ్లో పెట్టిందని కేంద్ర ప్రభుత్వం జోక్యం వల్లనే రాష్ట్రంలో సర్పంచ్ ఎన్నికలు వచ్చాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి తొట్ల రాజు, ఉపాధ్యక్షుడు నాంసాని మహేష్, కార్యదర్శి కొత్త కమలాకర్, బత్తిని శివ ఓబీసీ అధ్యక్షుడు మైదానం సందీప్, మండల పట్టణ అధ్యక్షుడు చిదురాల శివ పాల్గొన్నారు.

# సీతక్క చేసిన అభివృద్ధిని చూసి ఓర్వలేని నాగజ్యోతి

- **కోట్లాది రూపాయలతో మేడారం అభివృద్ధి**
- **మేడారం జాతరను పట్టించుకోని గత పాలకులు**
- **మేడారం ను అభివృద్ధి చేయడం ఇష్టం లేదా**
- **నిజాయితీకి, మంచితనానికి మారుపేరు సీతక్క**
- **ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ఆసియా ఖండంలోని అతిపెద్ద గిరిజన జాతరైన మేడారంను మంత్రి సీతక్క అభివృద్ధి చేస్తుంటే బడే నాగజ్యోతి జీర్ణించుకోవడం లేదని ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి అన్నారు. 250 కోట్ల రూపాయలతో మేడారం సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, జంపన్న గద్దెలను నిర్మాణం చేపడుతున్న విషయాన్ని ప్రతి ఒక్కరు హర్షిస్తుంటే నాగజ్యోతి మాత్రం కుళ్ళుకుంటుందని ఆమె తెలిపారు. ఐదేళ్లు అధికార పార్టీలో అత్యున్నత పదవిలో ఉన్న మీరు మేడారం జాతర అభివృద్ధికి చిల్లిగవ్వ తీసుకురాక పోవడం సిగ్గుచేటని అన్నారు. ఆదివాసీల కోసం ప్రాణత్యాగం చేసిన సమ్మక్క సారలమ్మ తల్లుల పోరాటపటిమను ప్రపంచం అంతట తెలిసేలా చేయడమే సీతక్క లక్ష్యమని ఆమె పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి చేస్తుంటే అది చూసి ఓర్వలేక రాజకీయం చేయడం మీ వంతవుతుందని ఆమె ఆరోపించారు. కాంట్రాక్టుల కోసం, కమిషన్ల కోసం సీతక్క పనిచేయడం లేదని ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని రేగ కళ్యాణి స్పష్టం చేశారు.





# యువసేన ఆధ్వర్యంలో మెగా వాలీబాల్ టోర్నమెంట్

**కరకగూడెం జనవరి 3 డి డి 9 వార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలంలోని తాటి గూడెం గ్రామంలో సంక్రాంతి పండుగ ను పురస్కరించుకొని జనవరి 12, 13 ,14 తేదీలలో భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, మహబూబాబాద్ మూడు జిల్లాల స్థాయి వాలీబాల్ క్రీడలను నిర్వహిస్తున్నట్లు క్రీడల నిర్వహకులు పోలేబోయిన సత్యనారాయణ తెలియజేశారు. వాలీబాల్ క్రీడల కరపత్రాలను స్థానిక ఎస్సై పీవీ నాగేశ్వరరావు ఆవిష్కరించారు అనంతరం వారు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో క్రీడాకారులకు కొదవలేదని నేటి యువత చదువుల్లో, క్రీడల్లోనూ ముందు ఉన్నప్పటికీ డ్రగ్స్,గంజాయి వంటి మత్తు పానీయాలకు యువత దూరంగా ఉండాలని తగిన విధంగా చైతన్యవంతులు కావాలని వారు ఆకాంక్షించారు. ఏజెన్సీ ప్రాంత క్రీడాకారులు జాతీయస్థాయిలోనూ రాణించేలా లక్ష్యం పెట్టుకోవాలని అలాగే చదువుల్లోనూ ఉన్నత చదువులు కొనసాగించాలని అన్నారు. ఈ యొక్క క్రీడలను నిర్వాహకులు విజయవంతం చేయాలని ఆకాంక్షించారు కార్యక్రమంలో క్రీడల క్రీడల నిర్వాహకులు గొగ్గలి కృష్ణ, కొమరం కాంతారావు తదితరులు పాల్గొన్నారు

# నూతన ఎంపీడీవో గా జుమ్మీ లాల్ నాయక్..

**జనవరి 02 డిడి 9 వార్త వెంకటాపురం.**

వెంకటాపురం మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా గగులోత్ జుమ్మిలాల్ నాయక్ శుక్రవారం అధికారికంగా పదవి బాధ్యతలు స్వీకరించారు. గతంలో వెంకటాపురం ఎంపీడీవో గా విధులు నిర్వహించిన జి రాజేంద్రప్రసాద్ పంచాయతీ ఎన్నికల కౌంటింగ్ రోజున డిసెంబర్ 17న కార్యాలయంలో విధి నిర్వహణలో ఉండగానే గుండెపోటుతో మృతి చెందడంతో, అప్పటినుంచి ఏటూరు నాగారం ఎంపీడీవో శ్రీనివాస్ ఇన్చార్జ్ ఎంపీడీవో గా అదనపు బాధ్యతలు నిర్వర్తించారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం వెంకటాపురం మండల పంచాయతీ అధికారిగా విధులు నిర్వహిస్తున్న గగులోత్ జుమ్మిలాల్ నాయక్ ను పూర్తిస్థాయి మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేయగా, శుక్రవారం ఆయన తన విధులను స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన ఎంపీడీవోకి కార్యాలయ సిబ్బంది స్వాగతం పలికారు.



# సంక్రాంతికి ఊరెళ్తున్నారా.. జరభద్రం!

- **అప్రమత్తంగా ఉండాలంటున్న పోలీసులు**
- **అనుమానితుల కదలికలపై సమాచారం అందించాలి**
- **కాలనీల్లో, ఇంటి పరిసరాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు శ్రేయస్కరం**




**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిడి99 వార్త(డిసెంబర్02)...**

సైబరాబాద్ సంక్రాంతి పండుగ సందర్భంగా చాలా మంది ప్రయాణాలు చేస్తారు.ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారు. ఊళ్లకు వెళ్లే వారు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సైబరాబాద్ క్రైమ్స్ డిసిపి ముత్యం రెడ్డి తెలిపారు. సంక్రాంతి పండుగ దృష్ట్యా చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని, ప్రజలను అప్రమత్తం చేస్తున్నామన్నారు. రాత్రి వేళల్లో వీధుల్లో గస్తీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ విషయంలో సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని ప్రజలు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని డీసీపీ క్రైమ్స్ ప్రజలకు పలు సూచనలు చేశారు.

**సంక్రాంతికి ఊరెళ్లే వారికి పోలీసులు సూచనలు..**

సైబరాబాద్ కమీషనరేట్లో పోలీసులు ఇప్పటికే సీసీటీవీ లను ఇన్‌స్టాల్ చేశారు. తద్వారా ఎన్నోసంచలనాత్మక నేరాలను ఛేదించారు. ప్రజలు తమ కాలనీలు, ఇళ్లు, పరిసరాలు,షాపింగ్ మాళ్లలో సీసీ కెమెరాలు అమర్చుకోవాలి. మీ ఇంటి దగ్గర గల మీకు నమ్మకమైన ఇరుగు పొరుగు వాళ్లకు మీరు ఇంట్లో లేని సమయంలో మీ ఇంటిని గమనిస్తూ ఉండమని చెప్పడం మంచిది.విలువైన వస్తువులను స్కూటర్ డిక్కీల్లో, కారులలో పెట్టడం చేయరాదు.ద్విచక్ర వాహనాలు, కార్లను ఇంటి ఆవరణలోనే పార్కింగ్ చేయాలి, రోడ్లపై నిలపరాదు.బీరువా తాళాలను ఇంట్లో ఉంచరాదు, తమతో పాటే తీసుకెళ్లాలి.ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కర్టెన్ వేయాలి.గ్రామాలకు వెళ్లే వారు ఇంట్లో ఏదో ఒక గదిలో లైటు వేసి ఉంచాలి. మీరు ఇంట్లో లేనప్పుడు ఇంటి ముందు చెత్త చెదారం,దినపత్రికలను పాలప్యాకెట్లు జమ కానివ్వకుండా చూడాలి, వాటిని గమనించి మీరు ఇంట్లో లేరనే విషయాన్ని దొంగలు గమనిస్తారనే విషయాన్ని గుర్తుంచుకోండి.పని మనుషులు ఉంటే రోజూ వాకిలి ఊడ్చమని చెప్పాలి. విలువైన వస్తువుల సమాచారాన్ని, వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకపోవడం మంచిది. ఆరుబయట వాహనాలకు హ్యాండిల్ లాక్‌తో పాటు వీల్ లాక్ వేయాలి. వాచ్ మెన్, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి.ఇంట్లో బంగారు నగలు,నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవడం క్షేమం, లేదా ఎక్కువ రోజులు ఊళ్లకు వెళ్లేవారు విలువైన వస్తువులను వెంట తీసుకెళ్లాలి.టైమర్‌తో కూడిన లైట్లను ఇంట్లో అమర్చుకోవాలి.బ్యాగుల్లో బంగారు నగలు డబ్బు పెట్టుకొని ప్రయాణం చేస్తున్నప్పుడు బ్యాగులు దగ్గరలో పెట్టుకోవాలి.బ్యాగు బస్సులో పెట్టి కిందికి దిగితే దొంగలు అపహరిస్తారు.ఇంటి డోర్‌కు సెంట్రల్ లాకింగ్ సిస్టంను ఏర్పాటు చేసుకోవడం సురక్షితం.మీ ఇంట్లో అమర్చిన సీసీ కెమెరాలను ఆన్ లైన్లో ఎప్పటికప్పుడు చూసుకొంటూ వుండాలి. మీ ఇంటికి వచ్చే, వెళ్ళే దారులు మరియు ఇంటి లోపల సీసీ కెమెరాలు అమర్చు కొని డీవీఆర్ కనపడకుండా ఇంటి లోపల రహస్య ప్రదేశం లో అమర్చండి.హోమ్ సెక్యూరిటీ సిస్టం ద్వారా ఇంటర్నెట్ అనుసంధానం ఉన్న మీ మొబైల్ నుంచే మీ ఇంటిని ఎక్కడి నుంచి అయినా లైవ్/ప్రత్యక్షంగా చూసుకునే వీలుంది. ఇంటికి సంబంధించిన నాణ్యమైన సిసిటివి లు ఆన్లైన్/ మార్కెట్ లో అందుబాటులో ఉన్నాయి. హోమ్ సెక్యూరిటీ సర్వెలెన్స్ కు ఇవి ఎంతో ఉపయుక్తం.ఇంటి భద్రతా పరంగా ఇంటికి దృఢమైన, నాణ్యమైన తలుపులతో పాటు హై ఎండ్ సెక్యూరిటీ లాక్ సిస్టం ని వాడడం మంచిది.సొంత ఇల్లు అయినట్లయితే ఇంటి ప్రధాన ద్వారానికి గ్రిల్స్ అమర్చుకోవడం ద్వారా రెండంచెల భద్రతనిస్తుంది. ఇంట్లో, ఇంటి బయట మోషన్ సెన్సర్ లను ఉపయోగించడం మంచిది. ఇంటి బయట మోషన్ సెన్సర్ లైట్లను ఉపయోగించండి. ఇవి చీకటి ఉన్నప్పుడు మాత్రమే పని చేస్తాయి. సెన్సార్లు పరిసరాల్లో ఏదైనా కదలిక గుర్తించగానే లైట్ వెలుగుతుంది. సాధారణంగా సరైన భద్రతా ప్రమాణాలు పాటించని ఇండ్లు, చీకటి ప్రదేశం, పాత గ్రిల్స్, బలహీనమైన తాళాలు ఉన్న ఇండ్లలో దొంగలు పడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఈ క్రమంలో ప్రజలు అప్రమత్తంగా ఉండి, కొత్త వ్యక్తుల కదలికలపై ప్రత్యేక దృష్టి సారించాలి. ప్రజలు తమ ప్రాంతంలో గస్తీ ఏర్పాటుకు సహకరించాలి. పోలీసు స్టేషన్ నెంబర్, వీధుల్లో వచ్చే బీట్ కానిస్టేబుల్ నెంబర్ దగ్గర ఉంచుకోవాలి. ప్రజలు నిరంతరం పోలీసులతో సమన్వయంగా సహకరిస్తే చోరీలను నియంత్రించడం చాలా సులభం.అనుమానిత వ్యక్తుల కదలికలను గమనించి, పోలీసులకు సమాచారం ఇవ్వాలి. ఇళ్లకు తాళాలు వేసి ఊర్లకు వెళ్లేటప్పుడు చుట్టుపక్కల వారికి లేదా స్థానిక పోలీస్‌స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలి. నమ్మకమైన సెక్యూరిటీ గార్డులను, వాచ్ మెన్ ను నియమించుకోవాలి.కాలనీవాళ్లు కమిటీలు వేసుకొని వాచ్‌మెన్లను, సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి.

రాత్రి సమయంలో కొత్తవారు ఎవరైనా వచ్చినా వారి వివరాలు తెలుసుకుని రిజిస్టర్‌లో నమోదు చేసుకోవడం మంచిదని అపార్టుమెంట్ వాచ్‌మెన్లకు తెలపాలి.సోషల్ మీడియాలో మీరు బయటికి వెళ్లే వివరాలు ఇతరులకు షేర్ చేయడము మంచిది కాదు.

దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా, ఫోన్ నెంబర్‌ను సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు తెలపాలి. దీంతో వారి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేసుకుని ఊరెళ్లిన వారి ఇళ్లపై నిఘాను ఏర్పాటు చేస్తామని తెలిపారు.కాలనీల్లో దొంగతనాల నివారణకు స్వచ్ఛందంగా కమిటీలను నిర్వహించుకోవాలి. ఈ కమిటీ సభ్యులు ఎప్పటికప్పుడు పోలీసులకు అందుబాటులో ఉంటూ అనుమానాస్పద, కొత్త వ్యక్తుల కదలికలపై 100 డయల్ లేదా సైబరాబాద్ పోలీసు వాట్సాప్ నెంబర్ 9490617444 కు సమాచారం ఇవ్వాలి...

సైబరాబాద్ పోలీస్ కమీషనర్ కార్యాలయం నుంచి జారీ చేయనైనది.

# హూమ్ గార్డ్ కు సైబరాబాద్ సీపీ ఆత్మీయ పరామర్శ

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిడి99 వార్త(డిసెంబర్02)...**



ట్రాఫిక్ విధుల్లో గాయపడ్డ మదాపూర్ ట్రాఫిక్ పీఎస్ కు చెందిన హోమ్ గార్డ్ ఎండీ నయీముద్దీన్ విధులు నిర్వహిస్తుండగా మెడికవర్ ఆసుపత్రి హైటెక్ సిటీలో సైబరాబాద్ పోలీస్ కమీషనర్ డాక్టర్ యం. రమేష్,ఐపీఎస్ పరామర్శించారు.ఈ సందర్భంగా వైద్య సేవకు అయ్యే ఖర్చు బాధ్యత పోలీస్ డిపార్ట్ మెంట్ తీసుకుంటుందని కుటుంబసభ్యులకు భరోసానిచ్చారు. సీపీ వెంట మాదాపూర్ డీసీపీ రితిరాజ్, ఐపీఎస్,మాదాపూర్ ట్రాఫిక్ డీసీపీ సాయి మనోహర్, మాదాపూర్ ఏడీసీపీ ఉదయ్ రెడ్డి, మాదాపూర్ ట్రాఫిక్ ఏడీసీపీ హను మంతరావు, మాదాపూర్ ట్రాఫిక్ ఏసీపీ చంద్రశేఖర్ రెడ్డి, మాదాపూర్ ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ ఎ. శ్రీధర్ కుమార్, సిబ్బంది ఉన్నారు.గత నెల డిసెంబర్ 30 వ తేదీన ఉదయం పర్వత్ నగర్, జైహింద్ ఎన్‌క్లేవ్ వద్ద విధులు నిర్వర్తిస్తున్న సమయంలో నయీముద్దీన్ ని కార్ ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో హోంగార్డ్ కుడి కాలు విరిగింది.కేసు నమోదు చేసుకున్నా పోలీసులు,కారు నడుపుతున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు.



# మణుగూరు ఫోటో & వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్నేహపూర్వక క్రికెట్ టోర్నీ..

- **విజేతగా నిలిచిన అసోసియేషన్ అధ్యక్షుడు కృష్ణమోహన్ ఎలెవన్ జట్టు**

**మణుగూరు.జనవరి 2 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం లో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని మణుగూరు ఫోటో & వీడియో గ్రాఫర్స్ అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక నేతాజీ సుభాష్ చంద్రబోస్ క్రీడా మైదానంలో క్రికెట్ టోర్నీ నిర్వహించారు... ఈ టోర్నీ లో అసోసియేషన్ సభ్యులను మూడు జట్లుగా చేసి ట్రయాంగిల్ సిరీస్ నిర్వహించారు. మూడు జట్లను తలపడగా విజేతగా అసోసియేషన్ అధ్యక్షుడు కృష్ణ మోహన్ ఎలెవన్ జట్టు నిలిచింది...

నిత్యం ఫోటోగ్రఫీ వృత్తిలో బిజీగా ఉండే ఫోటో గ్రాఫర్స్ ఆటవిడుపు కోసం ఇలాంటి స్నేహ పూర్వక ఆటలు ఆడడం వల్ల సభ్యుల్లో స్నేహ సంబంధాలు బలంగా వుంటాయని..అలాగే ఆరోగ్య పరంగా కూడా మంచిదని, అసోసియేషన్ అధ్యక్షులు,కార్యదర్శి కృష్ణ మోహన్,పుసులూరి శ్రీనివాస్ లు అన్నారు... మణుగూరు అసోసియేషన్ జిల్లాకే ఆదర్శంగా ఉండాలని ఇలాంటి క్రీడలు ప్రతి ఏటా జరుపుకోవాలని గౌరవ అధ్యక్షులు గాజుల పూర్ణ చందర్ రావు కోరారు. గెలుపొందిన విజేతలకు బహుమతులు అందచేశారు..

# ఈర్ల కృష్ణవేణికి మార్పు స్వచ్ఛంధ సంస్థ చేయూత

**వైరా, జనవరి 2,డిడి9 వార్త :**



మార్పు స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో వైరా మున్సిపాలిటీ పరిధిలోని హనుమాన్ బజార్ కు చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన మహిళా ఈర్ల కృష్ణవేణికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. కూలీ పనులు చేసుకుని జీవనం సాగిస్తున్న ఈర్ల కృష్ణవేణి భర్త ఈర్ల రమేష్ కిడ్నీ వ్యాధితో బాధపడుతూ ఇటీవల కాలంలో మరణించారు. భర్త అకాల మరణంతో కుటుంబ పోషణకు, ఇద్దరు ఆడపిల్లలను చదివించడానికి ఈర్ల కృష్ణవేణి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న విషయాన్ని సిపిఐ(ఎం) వైరా శాఖ సభ్యులు ద్వారా తెలుసుకున్న మార్పు స్వచ్ఛంధ సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత శుక్రవారం స్వయంగా కృష్ణవేణి ఇంటికి వెళ్ళి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత మాట్లాడుతూ నిత్యావసరాల ధరలు విపరీతంగా పెరిగిన నేటి సామాజిక పరిస్థితులలో ఒక మహిళ ఒంటరిగా కుటుంబ బాధ్యతలు మోయడం, ఇద్దరి ఆడ పిల్లలను చదివించడం చాలా కష్టమైన విషయం అన్నారు. చిన్న సహాయం కూడా ఆపదలో ఉన్నవారికి చాలా ఉపయోగ పడుతుందని, మానవత్వంతో దాతలు ముందుకు వచ్చి ఈర్ల కృష్ణవేణి కుటుంబానికి సహాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్పు స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు గుడిమెట్ల మోహనరావు, సిపిఐ(ఎం) వైరా శాఖ కార్యదర్శి ఒర్సు సీతారాములు, శాఖా సభ్యులు వల్లెపు ఏడుకొండలు, దేవళ్ళ క్రిష్ణ, బత్తుల ప్రమీల, దేవళ్ళ మంగ, బండారి మేఘన తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా" వీరయ్య" జన్మదిన వేడుకలు...

- **పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు.**

**జనవరి 02 డిడి 9 వార్త వెంకటాపురం.**

వెంకటాపురం మండల కేంద్రంలో గల ఆర్.అండ్. బి గెస్ట్ హౌస్ వద్ద తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ అయిన పొదెం వీరయ్య జన్మదిన వేడుకలు ఘనంగా వెంకటాపురం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో నిబద్ధతగల నిస్వార్థ నాయకుడు పోదాం వీరయ్య అని, తన హయాంలో వెంకటాపురం మండలాన్ని ఎంతో అభివృద్ధి చేశారని.. తను ఇలాంటి పుట్టినరోజు వేడుకలు ఎన్నో చేసుకోవాలని కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్, సీనియర్ నాయకులు బాలసాని వేణు, మద్దుకూరిప్రసాద్, వాసు, వేల్పురి రాజేష్, కాల్వ సుందర్రావు, మైనార్టీ సెల్ అధ్యక్షులు సయ్యద్ అన్వర్, ఎస్సీ సెల్ అధ్యక్షులు సాధన పెల్లి శ్రీను, యూత్ టిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు క్రాంతి కిరణ్, కిసాన్ సెల్ అధ్యక్షులు జల్లిగంపల కళాధర్, బీసీ మర్రిగూడం కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ సూరటి రాజేశ్వరి, కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రతినిధులు కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## అంగన్వాడి సెంటర్లో దుస్తులు పంపిణీ చేసిన సర్పంచ్ కరుణ

- **విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి**

**బోనకల్,జనవరి 2,(డీడీ9 వార్త):**

మండల పరిధిలోని గోవిందపురం గ్రామ సర్పంచ్ మంద కరుణ శుక్రవారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలను పరిశీలించారు. అంగన్వాడి కేంద్రంలోని చిన్నారులకు ప్రభుత్వం అందించిన ఏకరూప దుస్తులను మరియు చిన్నారుల తల్లులకు బాలమృతం ప్యాకెట్లు ఉపసర్పంచ్ కారంగుల చంద్రయ్య, తో కలిసి పంపిణీ చేశారు. ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో ముచ్చటించి, మెనూ పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని అన్నారు. విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కె మురళి, పాఠశాల ప్రిన్సిపల్ పిడి నారాయణ రావు, టీచర్ బాలస్వామి, అంగన్వాడి టీచర్ కళ్యాణపు రాణి, పడగల జయలక్ష్మి వార్డ్ మెంబర్ రవి, పుచ్చకాయల అంజలి, కొత్తపల్లి రమేష్ బెల్లంకొండ వెంకటేశ్వర్లు, పాఠశాల సిబ్బంది చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ఆకస్మిక తనిఖీలు..

- **బస్టాండ్ ఆవరణలో మరుగుదొడ్లు పరిశీలన.**
- **హోటల్ ల వద్ద ఉన్న మురుగు కాలువలు, నీరు నిల్వ గుంతలు పరిశీలన.**



**జనవరి 02 డి డి9 వార్త ఏటూర్ నాగారం.**

ఏటూర్ నాగారం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కాకులమర్రి శ్రీలతలక్ష్మణ్ బాబు.. శుక్రవారం స్థానిక బస్టాండ్ ఆవరణలో పారిశుద్ధ్య పనులను అకస్మికంగా తనిఖీ చేశారు. మొదటగా బస్టాండ్ ఆవరణలోని మరుగు దొడ్లను పరిశీలించిన సర్పంచ్ ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా నిత్యం బ్లీచింగ్ ఉపయోగించి అత్యంత శుభ్రంగా ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు. అదే విధంగా బస్టాండ్ సమీపంలోని హోటళ్ల వద్ద ఉన్న మురుగు కాలవలను, నీటి నిల్వ గుంతలను పరిశీలించి.. హోటల్ నుండి వెలువడే వ్యర్థాలు కాలువలు పేరుకుపోయి మురుగునీరు నిలిచిపోవడం గమనించిన సర్పంచ్ హోటల్ యజమానులను పిలిచి వ్యర్థాలను కాలువలోకి వదలరాదని ఈ విధంగా చేయడం వలన నీరు ప్రవహించకపోవడంతో కాలువలు మొత్తం ఎక్కడికి ఎక్కడ స్తంభించిపోతున్నాయని దీనివల్ల రోగాల బారిన ప్రజలు పడుతున్నారని ఆమె తెలిపారు. డ్రైనేజీలు బ్లాక్ అవ్వకుండా పూడిక తీయించాలని, మురుగునీరు రోడ్లపైకి రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కార్యదర్శి మరియు సిబ్బందికి సూచించారు. నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాన్నిపరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని స్వచ్ఛందంగా అందరూ ముందుకు రావాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తో పాటు బి.ఆర్.ఎస్ ములుగు జిల్లా పార్టీ అధ్యక్షులు కాకలమర్రి లక్ష్మణ్ బాబు, గ్రామ పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు మరియు పంచాయతీ పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన పెంచుకోవాలి

**డిడి 9 వార్త మహబూబాబాద్ జిల్లా బ్యూరో జనవరి 2:**




విద్యార్థులు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన పెంచుకోవాలని వెహికల్ ఇన్స్పెక్టర్ సాయి చరణ్ అన్నారు.రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని మహబూబాబాద్ లోని గీతాంజలి స్కూల్ & ప్రభుత్వ ఉన్నత పాఠశాల మరియు జూనియర్ కళాశాల పిల్లలకు రోడ్ సేఫ్టీ భద్రత ట్రాఫిక్ నియమాలు పాటించవలసిన జాగ్రత్తలపై జిల్లా రవాణా శాఖ అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ,ట్రాఫిక్ నిబంధనలు పక్కగా పాటించడం, జీబ్రా క్రాసింగ్ లను వినియోగించడం, ట్రాఫిక్ సిగ్నల్ అనుసరించడం, వాహనాలను ఓవర్టేక్ చేయడం, రోడ్డు ప్రమాదాల నివారణకు పక్కాగా పాటించవలసిన అంశాలు సీట్ బెల్ట్, హెల్మెట్ ధరించడం, మద్యం సేవించి వాహనాలు నడపడం, అధిక దూరం ప్రయాణించినప్పుడు విశ్రాంతి తీసుకోవాలని,శీతాకాలం వర్షాకాలం లలో రోడ్డుపై ప్రయాణించే సమయాలలో తీసుకోవలసిన జాగ్రత్తలు, తదితర అంశాలపై పిల్లలకు అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించారు, జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు, తేదీ జనవరి 1 నుండి 31 వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

ప్రతీ ఒక్కరు బాధ్యతయూతంగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్స్ ఎం.సాయి చరణ్, వెంకట్ రెడ్డి, అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఇఓ వెంకటేశ్వర్లు కళాశాల ప్రిన్సిపల్ తదితరులు పాల్గొన్నారు. సీట్ బెల్ట్ వాడకంపై అవగాహన కల్పించారు. అనంతరం స్పెషల్ డ్రైవ్ నిర్వహించి 10 కేసులు నమోదు చేశారు.

## వాజేడు మండల విద్యా వనరుల కేంద్రంలో

# ప్రధానోపాధ్యాయుల మండల స్థాయి సమావేశం

**వాజేడు జనవరి 2(డీడీ9 వార్త):**



వాజేడు మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో మండల విద్యా వనరుల కేంద్రం నందు మండలంలోని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో మండల స్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి మండల విద్యాశాఖ అధికారి టి. వెంకటేశ్వరరావు హాజరై పలు కీలక సూచనలు చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల హాజరును విద్యాశాఖ నిర్దేశించిన హాజరు నమోదు అనువర్తనంలో తప్పనిసరిగా నమోదు చేయాలని తెలిపారు. అలాగే మధ్యాహ్నభోజన పథకం కింద రోజువారీ విద్యార్థుల సంఖ్యను పాఠశాల విద్యాశాఖ అనువర్తనంలో క్రమం తప్పకుండా నమోదు చేయాలని సూచించారు.

పదవ తరగతి విద్యార్థుల విద్యా ఫలితాలను మెరుగుపరచేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి, విద్యార్థులను సామర్థ్య ఆధారంగా నాలుగు వర్గాలుగా విభజించి ప్రత్యేక తరగతులు నిర్వహించాలని తెలిపారు. మండలంలోని ఉపాధ్యాయులందరూ సమయపాలన పాటిస్తూ పాఠశాలలకు క్రమం తప్పకుండా హాజరుకావాలని ఆదేశించారు.

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న అన్ని రకాల ఆన్‌లైన్ విద్యా కార్యక్రమాలలో వాజేడు మండలాన్ని ముందంజలో నిలపాలని పిలుపునిచ్చారు. ఉన్నత పాఠశాలల విద్యార్థులు ఆధునిక డిజిటల్ విద్యా వేదికలను విస్తృతంగా వినియోగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

అలాగే పాఠశాలకు దూరమైన పిల్లల సర్వే వివరాలను నూతన ప్రబంధ్ పోర్టల్‌లో నమోదు చేయాలని తెలిపారు. ప్రాథమిక విద్యాభ్యాస స్థాయి అధ్యయనం కింద మూడో తరగతి విద్యార్థులను గుంపులుగా విభజించి వారి నేర్చుకునే సామర్థ్యాలను పరీక్షించి, అభివృద్ధి చేసేలా బోధన చేయాలని సూచించారు. పదవ తరగతి విద్యార్థులకు కూడా ప్రత్యేక కార్యాచరణ ద్వారా వారి విద్యా సామర్థ్యాలను పెంపొందించాలని తెలిపారు.

మండలంలోని కొన్ని పాఠశాలల్లో అవసరానికి మించిన బెంచీలను అవసరమున్న పాఠశాలలకు అనుబంధ పట్టికల ఆధారంగా పంపిణీ చేశారు. ఇందులో వాజేడు నాగారం ప్రాథమిక పాఠశాల నుంచి వాజేడు ప్రాథమిక పాఠశాలకు పన్నెండు బెంచీలు, గుమ్మడిదొడ్డి ప్రాథమికోన్నత పాఠశాలకు ఏడు బెంచీలు పంపిణీ చేయడం జరిగింది.

# విద్యార్థులకు న్యూ ఇయర్ బహుమతుల పంపిణీ

**మణుగూరు, జనవరి 02, డిడి9 వార్త**

గ్రేస్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం సందర్భంగా 600 మంది విద్యార్థులకు బహుమతుల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం గ్రేస్ క్యాంపస్‌లో గ్రేస్ సంస్థల అధినేత జాకబ్ అధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి జి .స్వర్ణ జ్యోతి హాజరై విద్యార్థులకు నూతన సంవత్సర బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు సృజనాత్మకతను




పెంపొందించుకోవాలని, నూతన సంవత్సరాన్ని లక్ష్యసాధనతో ప్రారంభించాలని సూచించారు. ఇంత మంచి కార్యక్రమం ఏర్పాటు చేసిన గ్రేస్ యాజమాన్యాన్ని అభినందించారు. ఇంకా ఆమె మాట్లాడుతూ ప్రార్థించే పెదవులకన్న ఆదరించే చేతులు మిన్న అని సమాజానికి పేద ప్రజలకు విద్యార్థుల కు గ్రేస్ సర్వీస్ సొసైటీ సేవలు ఎనలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇతర అతిథులు మాట్లాడుతూ, గ్రేస్ సర్వీస్ సొసైటీ చేపడుతున్న సేవా కార్యక్రమాలు ఇలాగే నిర్వహించాలని వారికి మా తరుపున చేయగలిగిన సహాయం చేస్తామని హామీ ఇచ్చారు. మణుగూరు గ్రేస్ క్యాంపస్ ఇంచార్జ మాథ్యూ పుల్లారావు, గ్రేస్ మిషన్ స్కూల్ ప్రిన్సిపల్ మల్లేశ్వరరావు, గ్రేస్ ఐ టి ఐ సిబ్బంది విద్యార్థులు గ్రేస్ సర్వీస్ సొసైటీ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మేడారం పనులు ఆలస్యం చేయొద్దు...!!

- **సారలమ్మ ప్రధాన ఆర్చి పి.టి. భీమ్ పనులుప ప్రారంభం,,,**
- **పనులపై చర్చించిన ఆర్కిటెక్ అధికారి,,మిగతాఅధికారులు,,**
- **యుద్ధప్రాతిపదికన చేయాలని కలెక్టర్ ఆదేశాలు,,**
- **నిర్లక్షంవీడాలని ఇంకెప్పడని**
- **ప్రశ్నించిన వైనం,,**

**ఏటూరునాగారం క్రైం**
**డిడి9 వార్త జనవరి 02**



మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ గద్దెల అభివృద్ధిలో భాగంగా సారలమ్మ వన దేవత ప్రధాన ఆర్చి పి.టీ. భీమ్ ను అమరిక పనులు ప్రారంభం చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు.

శుక్రవారం .తాడ్వాయి మండలం మేడారం లోని శ్రీ సమ్మక్క సారలమ్మ గద్దెల అభివృద్ధిలో భాగంగా సారలమ్మ ప్రధాన ఆర్చి పి.టి. భీమ్ అమరిక పనులను ,పరశీలించారు అంతెకాకుండా పనులు ఇంకానిర్మాణ దశలొ ఉండటం ఏమిటి? అని కలెక్టర్ అధికారులను ప్రశ్నించారు రెండురోజులలో మంత్రులు వస్తె ఏమి చెప్పాలని పరువుపోతుందని అసంతృప్తిని వ్యక్తం చేశారు మోడల్ క్యూలైన్స్ నిర్మాణ పనులు, గద్దెల చుట్టూ ఏర్పాటు చేసే గ్రిల్స్ పనులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.అంతెకాకుండా భక్తులరాక పెరిగింది, క్యూలైన్ల పనులు ఇంకాచేస్తున్నారని, ఆపనులను పరశీలించి మండీపడ్డారు,

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సారలమ్మ ప్రధాన ఆర్చి పిటి భీమ్ అమరికా పనులు ప్రారంభించడం జరిగిందని , పిటి భీమ్ పైన సారలమ్మ వనదేవత వంశవృక్షం, కోయ బొమ్మల లిపి, చిత్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పూజారుల సంఘం అధ్యక్షులు జగ్గారావు, ఆలయ పూజారులు,ఆర్ అండ్ బి అధుకారులు దేవాదాయ అధికారులు ఈ వొ మేకల వీరస్వామి,పూజారులు గుత్తేదారులు, సంబంధిత అధికారులుపాల్గొన్నారు.

# టెట్ పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి..

- **అభ్యర్థులకు పలు సూచనలు చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, జనవరి 2, డిడి9 వార్త**

జిల్లాలో నిర్వహించనున్న ఉపాధ్యాయ అర్హత పరీక్షలు (టెట్) అభ్యర్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న కీలక పరీక్షలుగా పకడ్బందీగా పారదర్శకంగా, ఎలాంటి లోపాలకు తావులేకుండా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. ఈ పరీక్షలు కంప్యూటర్ ఆధారిత విధానంలో నిర్వహించ బడతాయి కాబట్టి, అన్ని కేంద్రాల్లో కంప్యూటర్లు, సాంకేతిక సదుపాయాలు, ఇంటర్నెట్ కనెక్టివిటీ, పవర్ బ్యాకప్ మొదలైన ఏర్పాట్లు పూర్తిగా సిద్ధం చేయబడ్డాయి అని, సాంకేతిక సమస్యలు తలెత్తకుండా ప్రతి కేంద్రంలో టెక్నికల్ సిబ్బందిను నియమించామని కలెక్టర్ తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు గంటన్నర ముందుగానే పరీక్షా కేంద్రాల వద్దకు చేరుకోవాలని, పరీక్ష సమయానికి పది నిమిషాలు ముందుగా గేట్లు మూసివేయ బడతాయని అనంతరం ఎవరిని అనుమతించబోరని స్పష్టం చేశారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు తప్పనిసరిగా హాల్ టికెట్‌తో పాటు ప్రభుత్వ గుర్తింపు కార్డు (ఫోటో ఆధార్, డ్రైవింగ్ లైసెన్స్, ఓటర్ ఐడి మొదలైనవి) తీసుకురావాలి అని నిషితంగా పరిశీలించిన అనంతమే పరీక్షా కేంద్రాల్లోనికి అనుమతించడం జరుగుతుందని తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో మొబైల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్‌లు, కాలిక్యులేటర్లు, ఎలక్ట్రానిక్ గాడ్జెట్లు పూర్తిగా నిషేధించబడ్డాయని, అభ్యర్థులు తమ వెంట తీసుకువచ్చే వ్యక్తిగత సామాగ్రికి తాము పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలిపారు. అభ్యర్థులు



ఆన్‌లైన్ పరీక్ష విధానాన్ని ముందుగానే తెలుసుకోవాలి, పరీక్ష ప్రారంభానికి ముందు సిబ్బంది ప్రశ్నాపత్రం విధానం, సమాధానాలు నమోదు చేసే పద్ధతిని వివరించనున్నారు.పరీక్ష సమయంలో అధికారుల సూచనలను పాటిస్తూ ప్రశాంతంగా పరీక్ష రాయాలని కలెక్టర్ కోరారు. పరీక్ష కేంద్రాల్లో ప్రవేశ సమయాలు ఉదయం సెషన్‌కి 7.30 గంటల నుండి 8.50 గంటల వరకు, మధ్యాహ్నం సెషన్‌కి 12.30 నుండి 1.50 గంటల వరకు ఉంటాయి. ఉదయం సెషన్ అభ్యర్థులను 11.30 గంటలకు, మధ్యాహ్నం సెషన్ అభ్యర్థులను 4.30 గంటలకు మాత్రమే పరీక్ష పూర్తయిన తర్వాత బయటకు పంపుతారు. అభ్యర్థులు తమకు కేటాయించిన పరీక్ష కేంద్రాన్ని ముందుగానే గుర్తించుకోవాలని, పరీక్ష పూర్తయ్యే వరకు ఎవరికీ బయటకు వెళ్ళడానికి అనుమతి ఉండదని జిల్లా కలెక్టర్ తెలిపారు.



# గృహ జ్యోతి లబ్ధిదారులకు ఉచితంగా సోలార్ ప్యానళ్ల అమరిక

**బోనకల్, జనవరి 02, (డీడీ9 వార్త):**

బోనకల్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఉచిత సౌర విద్యుత్ పథకాన్ని ఖమ్మం ఎస్ఈ శ్రీనివాసచారి, సోలార్ డివిజనల్ మేనేజర్ అజయ్ బాబు పరిశీలించారు.ఈ సందర్భంగా ఎస్సీఈ శ్రీనివాసచారి మాట్లాడుతూ గృహ జ్యోతి లబ్ధిదారులకు సుమారు రూ.1.40 లక్షల విలువైన సోలార్ ప్యానళ్లను ఉచితంగా ఇన్‌స్టాల్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ నెలాఖరు వరకు అన్ని కనెక్షన్లు పూర్తి చేస్తామని, ఈ పథకం ద్వారా లబ్ధిదారులకు విద్యుత్ ఆదాతో పాటు అదనపు ఆదాయం కూడా లభిస్తుందని అధికారులు పేర్కొన్నారు.

# ప్లెక్లీలను చింపడం మంచిలక్షన నం కాదు...!!

- **సమాజంలో అవగాహన కలిగి న వ్యక్తి వికాసం ఉండాలె,,**
- **కాంగ్రేసు సీనియర్ నేత బొల్లు రమేష్ కుమార్ ముదిరాజ్ ,,**



**ఏటగరునాగారం క్రైం**
**డిడి9 వార్త జనవరి 02**

తాడ్వాయిబస్టాండు లోని ప్లెక్షీలను చింపడం మనిషిలక్షణం కాదని పలువురు ఖండిస్తున్నారు, కాంగ్రేసుపార్టీసీనియర్ నేత బొల్లురమేష్ కుమార్ ముదిరాజ్ మాట్లాడుతు గ్రామంలోని ప్రజలు నూతనసంవత్సర శుభాకాంక్షలు తెలిపెంద్దుకు తాడ్వాయిలోని బస్టాండు పలుకూడల్లలొ ప్లెక్షీలను కడితే గూర్తుతెలియని వ్యక్తులు వాటిని చింపి వాల్లనైజాన్ని చూపినారన్నారు ఇది మంచిపద్ధతి కాదని సూచించారు, సమాజంలొ ప్రజల్లొ అవగాహన కలిగిన వ్యక్తివలె మెదలవలె కానీ అనాగరికంగా ఉండకూడదన్నారు పౌరజలుకు ఆదర్సంగా మెదిలిమంచిపేరు కీర్తులు తెచ్చుకోవాలని సూచించారు,

# జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించిన అధికారులు

**మణుగూరు. జనవరి 2**
**(డి డి 9వార్త)**

జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం నాడు మణుగూరు పట్టణంలో ఆర్ టి ఏ. భద్రాచలం యూనిట్ వారి ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో భాగంగా ద్విచక్ర వాహనంపై ప్రయాణం చేసేటపుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని చెబుతూ.. హెల్మెట్ ధరించని వారికి భద్రతా సూచనలను తెలియచేశారు. అలాగే సీటు బెల్టు పెట్టుకుని ప్రయాణం చేసేవారికి గులాబీ పువ్వు ను అందజేసి అభినందనలు తెలుపుతూ జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు జనవరి 1 తేదీ నుండి 31వ తేదీ వరకు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుంది అని వారు తెలిపారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ట్రాఫిక్ రూల్స్ పాటించి ప్రమాదాలను నివారించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.





# పేరూరు ఎస్సైకు నూతన సర్పంచుల శుభాకాంక్షలు

**వాజేడు, జనవరి 2 (డిడి9 వార్త):**

వాజేడు మండల పరిధిలోని పేరూరు ఎస్సై గుర్రం కృష్ణప్రసాద్‌ను నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉపసర్పంచులు మర్యాదపూర్వకంగా కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఈ సందర్భంగా చెరుకూరు సర్పంచ్ వాసం రాజబాబు, కృష్ణాపురం సర్పంచ్ విజయ్ కుమార్, ధర్మారం సర్పంచ్ కాక సుమతి, అయ్యవారిపేట ఉపసర్పంచ్ కాలేశ్వరపు సర్వేశ్వరరావు, టేకులగూడెం సర్పంచ్ బాలయ్యలు పాల్గొన్నారు. ఎస్సై కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులకు శుభాకాంక్షలు తెలుపుతూ, ప్రజల సమస్యల పరిష్కారానికి సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పోలీస్ శాఖ తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. పెండ్లి పోలీసింగ్ నినాదాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు అందరూ కలిసి కృషి చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో వాజేడు మండలం మాజీ జెడ్పిటిసి తల్లడి పుష్పలత, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గౌరవ సర్వేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు చెన్నం ఎల్లయ్య, ఎస్కే ఖాజావలి, నల్లగాసి రమేష్, దాట్ల సుధాకర్, గొడ్డే సాయిబాబు, కాలేశ్వరపు సంతోష్, కురుసం కృష్ణమూర్తి, ఆత్మకూరి ప్రవీణ్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత.. కుటుంబానికి రక్ష

- **వాహనదారులకు పూలు ఇచ్చి అవగాహన కల్పించిన ఎంవీఐ**
- **జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల నిర్వహణ**

**భద్రాచలం, జనవరి 2 (డిడి 9 వార్త )**

భద్రాచలంలో రవాణ శాఖ ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల నిర్వహించారు. ఈ సందర్భంగా భద్రాచలం ఎంవిఐ సంగం వెంకట పుల్లయ్య వాహనదారులకు పువ్వు అందజేసి వాహనలకు సంబంధించిన భద్రత ప్రమాణాలను పాటించాలని, అప్పుడే కుటుంబంతో పాటు సమాజం బాగుంటుందని పేర్కొన్నారు. అనంతరం ఎంవీఐ కార్యాలయంలో జరిగిన వాహన చోదకుల అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించి వాహనం నడపాలని, అన్ని కాల ద్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలని తెలిపారు. భద్రత ప్రమాణాలను పాటిస్తూ వాహనాలను నడిపి కుటుంబ బాధ్యతలను నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో ఎఎంవీఐ ఎండి ఫరూక్, బీఆర్ రెడ్డి , సిబ్బంది రవి పాల్గొన్నారు.




# బాలకార్మిక వ్యవస్థ నిర్మూలించాలి..

- **పిల్లలతో వెట్టిచాకిరి చేయిస్తే క్రిమినల్ కేసులు నమోదు**
- **బాల కార్మికులు కనిపిస్తే 1098, డయల్ 100కు సమాచారం అందించండి.**
- **జిల్లా ఎస్పి రోహిత్ రాజు**

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో జనవరి 2, డిడి9 వార్త**




జనవరి 1 నుండి 31వ తారీఖు వరకు వరకు నిర్వహించే ఆపరేషన్ స్మైల్ XII లో భాగంగా పోలీస్ అధికారులు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ,లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్,చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, హెల్త్ డిపార్ట్మెంట్ వివిధ డిపార్ట్మెంట్ అధికారులతో శుక్రవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సమావేశమయ్యారు. ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు ఈ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాలోని ఐదు సబ్ డివిజన్లయిన కొత్తగూడెం,పాల్వంచ, భద్రాచలం, ఇల్లందు, మణుగూరు లో 05 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి సమన్వయంతో విధులు నిర్వర్తించి, జిల్లాలో బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడం కోసం కృషి జరుగుతుందని ఈ సందర్భంగా ఎస్పీ తెలిపారు. ఆపరేషన్ స్మైల్ XII కి సంబంధించిన వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశ నిర్వహణతో పాటు, వివిధ విభాగాల అధికారులతో కలిసి ఆపరేషన్ స్మైల్ XI పోస్టర్లను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. అన్ని శాఖల సమన్వయంతో పనిచేసి ఆపరేషన్ స్మైల్ XII కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, 18సంవత్సరాల లోపు తప్పిపోయిన,కిరాణం షాపులు, మెకానిక్ షాపులలో, హోటళ్లలో, ఫ్యాక్టరీ లలో పనిచేస్తున్న బాల కార్మికులను మరియు వదిలివేయబడిన పిల్లలను, రోడ్డుపై భిక్షాటన చేస్తున్న పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి, వారికి అప్పగించడం లేదా చైల్డ్ కేర్ హోమ్ కు పంపించడం జరుగుతుందన్నారు.చిన్న పిల్లలతో ఎవరైనా బలవంతంగా బిక్షాటన మరియు వెట్టి చాకిరీ చేయించిన వారిపై నూతన చట్టాలను అనుసరించి క్రిమినల్ కేసులు నమోదు నమోదు చేయడం జరుగుతుందని ఎస్పి హెచ్చరించారు. బాలల హక్కుల సంరక్షణ ద్వారానే సంపూర్ణ మానవ అభివృద్ధి సాధ్యమవుతుందని, ఆ దిశగా అధికారులు సమన్వయంతో పక్కా ప్రణాళిక రుపొందించుకోని, బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించేలా చర్యలు చేపట్టాలని ఎస్పీ పేర్కొన్నారు. జిల్లాలో ఎక్కడైనా బాల కార్మికుల కనిపిస్తే 1098,డయల్ 100కు లేదా పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. చిన్నపిల్లలు వెట్టిచాకిరికి గురికాకుండా వారి ముఖాల్లో చిరునవ్వులు చిందించేలా ప్రతి ఒక్కరూ తమ కర్తవ్యాన్ని భాద్యతగా నిర్వర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, డీసిఆర్బి సీఐ శ్రీనివాస్, ఐటి సెల్ ఇన్స్పెక్టర్ రాము, డిడబ్ల్యుఓ స్వర్ణలత లెనినా, సిడబ్ల్యుసి సభ్యులు అంబేద్కర్, సాదిక్ పాషా, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్స్ షర్ఫుద్దీన్, డీసీపీవో హరి కుమారి, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ సందీప్, అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ ఎగ్జామ్స్ మాధవ రావు, షీ టీం ఎస్సై రమాదేవి,ఎస్సైలు విజయ, రాజేష్, సమ్మిరెడ్డి, రాఘవయ్య, లక్ష్మణ్, జిల్లా పరిధిలో ఏర్పాటు చేయబడిన ఆపరేషన్ స్మైల్ XII ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

# విహాన్విక శ్రీ జన్మదినం సందర్భంగా వృద్ధాశ్రమంలో అన్నదానం

- **పాల్గొన్న పిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్**

**బోనకల్,జనవరి 02,(డీడీ9 వార్త):**



మండల కేంద్రములోని వృద్ధాశ్రమంలో రావినూతల గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొత్తపల్లి దానేలు మనవరాలి విహాన్విక శ్రీ జన్మదినం సందర్భంగా ఆశ్రమంలో ఉన్న వృద్ధులకు మానసిక వికలాంగులకు అనాధలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి పండ్లు పంపిణీ చేశారు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు,రావినూతల సర్పంచ్ భూక్యా బద్రు నాయక్ పాల్గొన్నారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశ్రమంలో ఉన్న వృద్ధులకు అన్నదానం నిర్వహించడం అభినందనీయమని ఇలా ప్రతి ఒక్కరు తమ తమ కుటుంబంలో జరిగే వివిధ కార్యక్రమాల సందర్భంగా ఇలా ఆశ్రమాలలో నిర్వహించి వారికి అండగా నిలిచి పలువురికి ఆదర్శంగా ఉండటం సంతోషదాయకమన్నారు,గ్రామ శాఖ అధ్యక్షుడు తాళ్లూరి రవి,సొసైటి చైర్మన్ మైనేని నారాయణ,మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ వట్టికొండ రామక్రిష్ణ,చెబ్రోలు మల్లికార్జున్,మైనార్టీ జిల్లా నాయకులు షేక్ జానీ పాషా, చింతేటి సురేష్,3వ వార్డ్ సభ్యులు తాళ్లూరి కరుణ, 4వ వార్డు సభ్యులు కొత్తపల్లి రజిత గోవింద్,బొమ్మకంటి సైదులు,గోపీ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# వీధి కుక్కలకు వింత చర్మవ్యాధి...

- **గ్రామాల్లో జనావాసాల మధ్య తిరుగుతున్న కుక్కలు**
- **వైద్య అధికారులు స్పందించాలంటున్న స్థానికులు**

**ఏర్రుపాలెం,జనవరి 2,(డీడీ9 వార్త):**



ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం మీనవోలు గ్రామంలో పలు వీధి కుక్కలకు గత మూడు నెలలుగా వింత చర్మవ్యాధి సోకి చర్మంపై బొబ్బర్లు వచ్చి ఆ వ్యాధికి క్షీణించి మృతి చెందుతున్నాయి. అయితే ఆ కుక్కలు వ్యాధి సోకిన తర్వాత గ్రామం సమీపంలోని కాలవల్లో, వాగుల్లో, మురికిగుంటల్లో దిగి నీళ్లు తాగటం నీళ్లల్లో దొర్లటం లాంటి పనులు చేయడం వల్ల ఆ నీటిని పశువులు నీళ్లు తాగటం, ఈత కొట్టడం, కొందరు మనుషులు బహిర్భూమికి వెళ్లి అదే వాటర్ వాడడం వల్ల పశువులకు, మనుషులకు ఈ వ్యాధి సోకే ప్రమాదం ఉందని ప్రకృతి వ్యవసాయ సాగు రైతు, శ్రీ సత్యసాయి సేవా సంస్థల ఖమ్మం జిల్లా రైతుసేవా కోఆర్డినేటర్ కుడుముల వెంకటరామిరెడ్డి ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే ఈ వ్యాధి సోకిన కుక్కలు జిల్లాలో పలు గ్రామాలలో సంచరిస్తున్నట్టుగా కూడా తెలుస్తుంది. ముఖ్యంగా ఈ వీధి కుక్కలు మట్టిలో దొర్లటం మురికి కాలువల్లో, వాగుల్లో దిగి నీళ్లు తాగటం ఈత కొట్టడం వల్ల మట్టిలో దొర్లే చిన్నపిల్లలకు అలాగే వాగుల్లో చేపల వేటకు వెళ్లి మనుషులకి గాని ఆ నీళ్లలో ఉన్న చేపలకు గాని ఈ వ్యాధి సోకే ప్రమాదం ఉందని నీళ్లు తాగిన పశువులకి ఈ వ్యాధి సోగితే తీవ్రస్థాయిలో ఆస్తి నష్టం, ప్రాణ నష్టం సంభవిస్తుందని వెంకట్రామిరెడ్డి ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే ఈ వ్యాధి కేజెస్ వ్యాధిగా ఉందని పలువురు అనుమానంవ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా గ్రామపంచాయతీ సిబ్బంది మరియు వైద్య అధికారులు స్పందించి ఈ వ్యాధి సోకిన వీధి కుక్కలను తీసివేసి, ఉన్న కుక్కలకు తగిన జాగ్రత్తలు తీసుకోవలసినదిగా కుడుముల వెంకట రామిరెడ్డి ముక్తకంఠంతో కోరుతున్నారు. ఏ వ్యాధి అయినా ప్రాథమిక దశలో నివారణ చేస్తే తప్ప వ్యాధి తీవ్రత పెరిగిన తర్వాత ఎన్ని నివారణ చర్యలు తీసుకున్న ప్రయోజనం శూన్యమని ఆయన ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# కేఎల్ఆర్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

- బస్సు ప్రమాదానికి యాజమాన్యమే బాధ్యత వహించాలి
- ఫిట్నెస్ లేని బస్సులను సీజ్ చేయాలి
- రేణుక అక్షర మండల డిమాండ్



**మణుగూరు, జనవరి 2, డిడి9 వార్త**

కేఎల్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన బస్సు శుక్రవారం మొండికుంట అటవీ ప్రాంతంలో బోల్తా పడిన ఘటనపై రేణుక అక్షర మహిళా మండలి తీవ్రంగా స్పందించింది. ఈ ఘటనపై అధికారులు సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రమాదానికి పూర్తి బాధ్యత కళాశాల యాజమాన్యమే వహించాలని మండలి డిమాండ్ చేసింది. ఇంజనీరింగ్ విద్యార్థుల భద్రత పట్ల కళాశాల యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మండలి నాయకులు ఆరోపించారు. 40 మంది ప్రయాణికులకు అనుమతించిన బస్సులో 60 మందికి పైగా విద్యార్థులను ఎక్కించడం ద్వారా వారి ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు బస్సులు నడపాల్సిన అవసరం ఉన్నప్పటికీ, కావాలనే ఒకే బస్సుతో ఇరుకుగా ప్రయాణం చేయించడంవల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఈఇద్దరు కూర్చోవాల్సిన సీట్లలో ముగ్గురు, నలుగురు కూర్చునే పరిస్థితులు నెలకొనడంతో పాటు, కొందరు విద్యార్థులు నిలబడి ప్రయాణం చేయాల్సి వస్తోందని తెలిపారు. ఈ అంశాన్ని పలు మార్లు యాజమాన్యం, ప్రిన్సిపల్ దృష్టికి తీసుకువెళ్లినా స్పందించలేదని విమర్శించారు. బస్సులకు సరైన ఫిట్నెస్ సర్టిఫికెట్లు ఉన్నాయా లేదా అన్న విషయంపై కూడా అధికారులు సమగ్ర విచారణ చేయాలని వారు డిమాండ్ చేశారు.

ఇప్పటికైనా విద్యార్థుల భద్రతను దృష్టిలో పెట్టుకుని, సీట్లకు సరిపడా విద్యార్థులను మాత్రమే ఎక్కించే విధంగా, ఫిట్నెస్ కలిగిన బస్సులను నడపాలని, అర్హత కలిగిన డ్రైవర్లతోనే ప్రయాణాలు నిర్వహించాలని రేణుక అక్షర మహిళా మండలి కోరింది. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. ఈ కార్యక్రమంలో రేణుక అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ, మహిళా సీనియర్ నాయకులు ఎండి. షబానా, కోరి శ్యామల, రెడ్డి కన్నాపురం వసంత, బోయిన రేణుక, దేరంగుల సుజాత, డాకూరి సౌజన్య, కన్నాపురం శైలజ తదితరులు పాల్గొన్నారు.

# పోరాట ప్రతిమకు నిదర్శనం పలిమెల వాసులు...

- ప్రతిపక్షంలో ధైర్యంగా ఉండటం గొప్ప విషయమే
- పార్టీకి అండగా ఉంటామనే మాట ఎంతో విలువైంది
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**పలిమెల జనవరి 2 ( డిడి 9వార్త )**

స్థానిక సంస్థల ఎన్నికల్లో ధైర్యంగా అధికార పార్టీకి ఎదురొడ్డి నిలబడి బరిలో నిలిచిన పలిమెల బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల పోరాట ప్రతిమ ఆదర్శమని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. శుక్రవారం పలిమెల మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉంటూ ధైర్యంగా ఎన్నికల్లో ముందుకు సాగడం ఎంతో గొప్ప విషయన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు పార్టీని వీడినా అధైర్య పడకుండా మేమున్నాం అన్నా అంటూ ధైర్యం చెప్పిన తీరును ఏనాడు మరిచిపోనని అన్నారు. ఈనాడు డబ్బులు గెలుపునిస్తాయి కావచ్చు కానీ ఎప్పటికి డబ్బులు పని చేయవనే విషయాన్ని గమనించాలన్నారు. డబ్బులు ఉన్నా లేకున్నాధైర్యంగా బరిలో నిలిచి విజయం సాధించిన వాళ్లు ఎంతో మంది ఉన్నారని,వాళ్లను మనం స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఎవరూ అధైర్యపడవద్దని, ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రాబోయేది బీఆర్ఎస్ కాలమేనని, మున్సిపల్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో మన అభ్యర్థులే గెలుస్తారని, ఆ దిశగానే మనం సమిష్టిగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశం లో మండల పార్టీ అధ్యక్షుడు ఆలం సత్యనారాయణ, నాయకులు జక్కు రాకేష్, కేదారి గీత, ముత్తయ్యలతో పాటు పలు గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు.

# అథ్లెటిక్స్ ఓవరాల్ ఛాంపియన్‌గా కొత్తగూడెం గిరిజన గురుకుల డిగ్రీ కళాశాల

- అభినందించిన భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాల్



**భద్రాచలం, జనవరి 2 ( డిడి9 వార్త )**

కాకతీయ యూనివర్సిటీ ఇంటర్ కాలేజీ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ వరంగల్లో డిసెంబర్ 19, 20 తేదీలలో జరిగిన అథ్లెటిక్ పోటీలలో ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల కొత్తగూడెం విద్యార్థినిలు పాల్గొని ఓవరాల్ ఛాంపియన్షిప్ గెలుచుకోవడం చాలా సంతోషకరమని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. శుక్రవారం నాడు ఐటీడీఏ సమావేశం మందిరంలో కాకతీయ యూనివర్సిటీ ఇంటర్ కాలేజ్ అథ్లెటిక్ ఛాంపియన్షిప్ పోటీలలో పాల్గొన్న కోచ్ మరియు క్రీడాకారునిలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకతీయ యూనివర్సిటీ ఇంటర్ కాలేజ్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ పోటీలలో కొత్తగూడెంలోని ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కళాశాల విద్యార్థినిలు పట్టుదలతో ఆడి ఓవరాల్ ఛాంపియన్షిప్ సాధించి గిరిజన సంక్షేమ శాఖ, ఐటీడీఏకు మంచి పేరు తీసుకురావడమే కాక రాష్ట్రస్థాయిలో ఆ కళాశాలకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకువచ్చారని, విద్యార్థినీలను స్ఫూర్తిగా తీసుకొని మిగతా విద్యార్థినిలు కూడా వారికి ఇష్టమైన క్రీడలలో తర్ఫీదు తీసుకొని అంతర్జాతీయ క్రీడలలో పాల్గొని మంచి పథకాలు సాధించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.సి.ఓ గురుకులం అరుణకుమారి, కళాశాల ప్రిన్సిపాల్ అనురాధ, పిడి శ్వేత, ఏవో నరేందర్ గురుకులం కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కె ఎల్ ఆర్ బస్సు ప్రమాదం పై ఎమ్మెల్యే పాయం దిగ్భ్రాంతి..

- బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని ఆరోగ్య అధికారులకు ఆదేశాలు..
- గాయపడిన విద్యార్థులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష..



**మణుగూరు. జనవరి 2 (డి డి 9వార్త)**

శుక్రవారం ఉదయం మొండికుంట అటవీ ప్రాంతంలో జరిగిన కెఎల్ఆర్ కాలేజీ బస్సు ప్రమాద విషయం తెలుసుకుని అసెంబ్లీ సమావేశాల నిమిత్తం హైదరాబాద్ లో ఉన్న పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వెంటనే చరవాణి ద్వారా స్పందించారు. అసెంబ్లీ సమావేశాల కారణంగా ప్రత్యక్షంగా సంఘటనా స్థలానికి రాలేకపోయినప్పటికీ ఘటన వివరాలను తెలుసుకుని తక్షణ చర్యలు చేపట్టారు.సంబంధిత హాస్పిటల్ సూపరింటెండెంట్ కు ఫోన్ చేసి గాయపడిన విద్యార్థులకు తక్షణమే మెరుగైన వైద్యం అందించాలని, వైద్య సేవల్లో ఎలాంటి నిర్లక్ష్యం చోటు చేసుకోకుండా చూడాలని సంబంధిత వైద్య సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.అదేవిధంగా ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలను ఎప్పటికప్పుడు తెలియచేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే గాయపడిన విద్యార్థులు త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు.



# నేడు భద్రాచలంలో గోదావరి నది హారతి

- భద్రాద్రిలో ఆధ్యాత్మిక శోభ.. ఇక ప్రతి శనివారం 'గోదావరి హారతి'
- ప్రతి శనివారం నిర్వహణకు నిర్ణయం – జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**భద్రాచలం జనవరి 2 ( డిడి9 వార్త )**

నేడు భద్రాచలంలో నదీ హారతి

భద్రాచలంలోని పవిత్ర గోదావరి నదీలో నేడు గోదావరి నది హారతి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, తెలిపారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా నిర్వహించిన “ఏరు ది రివర్ ఫెస్టివల్” లో భాగంగా గత శనివారం నుంచి గోదావరి నదికి నది హారతి కార్యక్రమాన్ని ప్రారంభించామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ నది హారతి కార్యక్రమాన్ని ఇకనుండి ప్రతి వారం భద్రాచలంలో నిర్వహించనున్నట్లు పౌరుల అభిప్రాయం మేరకు 03.01.2026 రోజున మరియు వచ్చే ప్రతి శనివారం నిర్వహించాలని పేర్కొన్నారు. భద్రాచలం ప్రాంతంలో ప్రవహించే గోదావరి నది ఔన్నత్యాన్ని ప్రజలకు మరింతగా తెలియజేయడంతో పాటు, నది ప్రాముఖ్యతపై అవగాహన పెంపొందించడం మరియు పర్యావరణ పరిరక్షణకు ప్రజలను ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని, గోదావరి నది సంరక్షణ పట్ల అవగాహన పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.



## తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ.

**భద్రాచలం, జనవరి 2 ( డిడి9 వార్త )**

తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర క్యాలెండర్ ను భద్రాచలం లోని సబ్ ట్రెజరీ కార్యాలయంలో భద్రాచలం ఏ టి ఓ విష్ణు రావు , ఎస్ టి ఓ సుభద్ర చేతుల మీదుగా ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ 20 26 సంవత్సరం క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కె ఎస్ ఎల్ వి ప్రసాద్, గౌరవ అధ్యక్షులు చంద్ర సుబ్బయ్య దరి, సాహద్యక్షలు హరినాథ్, ఎస్ రాజబాబు,టి శివప్రసాద్ మల్యాల కిషన్రావు, ఎన్ జగన్మోహనరావు, ఎన్వి నారాయణరావు, బంధు నరసింహారావు, పంపన సత్యానారాయణ, కొండలరావు. కార్యదర్శి ఐ వి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## స్ట్రిక్ట్ డ్యూటీకి మారుపేరు – ఏసీపీ మడత రమేష్

- న్యాయం, క్రమశిక్షణ, సమగ్రతకు చిరునామా
- వ్యక్తిత్వం, నిబద్ధతతో సమాజానికి ఆదర్శ పోలీస్ అధికారి
- కేసుల చేదనలో మాస్టర్ క్లాస్ – కమ్యూనిటీ పోలీసింగ్‌కు మార్గదర్శి
- కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాల చైర్మన్ డాక్టర్ రవికుమార్ నాగండ్ల



**పెద్దపల్లి బ్యూరో, జనవరి 02 (డిడి9 వార్త):**

పోలీస్ డిపార్ట్‌మెంట్ లో స్ట్రిక్ట్ డ్యూటీకి మారుపేరుగా నిలిచిన అధికారి ఏసీపీ మడత రమేష్ గౌడ్ అని కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాల చైర్మన్ డాక్టర్ నాగండ్ల రవి కుమార్ ప్రశంసించారు. శుక్రవారం గోదావరిఖనిలో విధులు నిర్వహిస్తున్న ఏసీపీ మడత రమేష్ జన్మదిన సందర్భంగా కళాశాల చైర్మన్ డాక్టర్ రవికుమార్ స్వయంగా ఆయన కార్యాలయానికి వెళ్లి పుష్పగుచ్ఛం అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ డాక్టర్ రవికుమార్..., ఏసీపీ రమేష్ వ్యక్తిత్వం, సమగ్రత అద్భుతమని కొనియాడారు. న్యాయం పట్ల ఆయన చూపించే అచంచలమైన నిబద్ధత సమాజానికి ఆదర్శంగా నిలుస్తోందన్నారు. కేసుల దర్యాప్తులో ఆయన అనుసరించే విధానం నిజంగా ఒక మాస్టర్ క్లాస్‌లాంటిదని అభివర్ణించారు. సమాజంపై ఆయన చూపిన సానుకూల ప్రభావం కొలవలేనిదని, కమ్యూనిటీ పోలీసింగ్ ఎలా ఉండాలో ఆచరణలో చూపిన ఆదర్శవంతుడిగా ఏసీపీ రమేష్ నిలిచారని తెలిపారు. మార్గదర్శకుడిగా, రక్షకుడిగా ఆయన అందించిన వెలకట్టలేని సేవలు ఎన్నో ఉన్నాయని పేర్కొన్నారు. అంతేకాకుండా, ఒకప్పుడు లెక్చరర్‌గా ఎంతో మంది విద్యార్థులను తీర్చిదిద్దిన ఘనత కూడా ఏసీపీ మడత రమేష్ కే దక్కుతుందని ప్రశంసించారు. విధి నిర్వహణలో కఠినతను, అవసరమైన చోట మానవీయతను కలిపి చూపే అధికారిగా ఆయన ప్రత్యేక గుర్తింపు పొందారని డాక్టర్ రవికుమార్ తెలిపారు.





## అక్రమ మట్టితోలకలపై మైనింగ్, రెవెన్యూ అధికారులు దాడి

- మట్టి తరలిస్తున్న ట్రాక్టర్ పరార్,జెసిబి సీజ్
- జెసిబినీ పోలీస్ స్టేషన్ కు తరలింపు
- మా భూమి ఆక్రమించి అక్రమముగా మట్టి అమ్మకం
- రెవెన్యూ అధికారులకు బాధితులు ఫిర్యాదు
- మా కుమారుడుపై అక్రమ మట్టి తోలకాల నిర్వహకుడు దాడి

**బోనకల్,జనవరి 2,(డీడీ9 వార్త):**

మా భూమిని ఆక్రమించి మా పైనే మట్టి అక్రమ తోలకం యజమాని దాడి చేశాడని, అదేవిధంగా మా భూమిని ఆక్రమించి మా భూమిలో గల మట్టిని అక్రమంగా ఇతర వ్యక్తులకు ఓ వ్యక్తి అమ్ముకొని మా పైనే దాడులు చేస్తున్నాడని కొంతమంది బాధ్యతలు శుక్రవారం మండల తహసిల్దార్ మద్దెల రమాదేవి, మైనింగ్ అధికారులకు ఫిర్యాదు చేశారు. బాధితులు కుమ్మరి అబ్రహం, కుమ్మరి ప్రభాకర్, కుమ్మరి వీరయ్య,కుమ్మరి కుమారి తెలిపిన వివరాల ప్రకారం

చింతకాని మండల పరిధిలోని పాతర్లపాడు గ్రామానికి చెందిన తమకు బోనకల్ మండల పరిధిలోని లక్ష్మీపురం రెవెన్యూ పరిధిలో సర్వేనెంబర్ 446లో ఒక ఎకరం పొలం ఉందని తెలిపారు. ఆ భూమి మా తండ్రి అయినా కుమ్మరి స్వామి దాస్ నుంచి మాకు వారసత్వంగా వచ్చిందని తెలిపారు.అయితే మా గ్రామానికి చెందిన మాతంగి ఫ్రాన్సిస్ మా భూమిని ఆక్రమించుకొని గత కొంతకాలంగా మమ్మలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో గత ఆరు నెలల క్రితం మా భూమిని ఆక్రమించుకున్న ఫ్రాన్సిస్ అందులో గల మట్టిని ఇతరులకు అమ్ముకున్నట్లు తెలిపారు. ఈ విషయం తెలిసి తాము మా పొలం వద్దకు వెళ్లినట్లు తెలిపారు. అయితే ఆ సమయంలో బోనకల్ మండల పరిధిలోని గోవిందాపురం ఎల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు ఉమ్మనేని రమేష్ అక్కడే ఉన్నట్లు తెలిపారు. మా పొలంలో మట్టి ఎందుకు తోలుతున్నారని కుమ్మరి పవన్ పొలంలో ఉన్న వారిని అడుగుతుండగా ఉమ్మనేని రమేష్ వచ్చి పవన్ పై దాడి చేశారని తెలిపారు. పవన్ కు చెందిన ద్విచక్ర వాహనాన్ని కూడా ఉమ్మనేని రమేష్ బలవంతంగా లాక్కొని తీసుకొని పోయినట్లు తెలిపారు. మళ్లీ పొలం వద్దకు వస్తే చంపుతామని రమేష్ బెదిరించినట్లు తెలిపారు. ఈ క్రమంలో తాము బోనకల్ మండల తహసిల్దార్ రమాదేవికి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. దీంతో మండల తహసిల్దార్ స్పందించి గిర్దావర్ షేక్ వహిదా సుల్తానాను సంఘటన స్థలానికి పంపించినట్లు తెలిపారు.అయితే తాము గిర్దావర్ సంగటనా స్థలానికి వెళ్లిన కొద్ది సేపటికి మైనింగ్ అధికారులు కూడా వచ్చినట్లు తెలిపారు.ఆ సమయంలో అక్కడే జెసిబి,ఒక ట్రాక్టర్ అక్కడే ఉన్నట్లు తెలిపారు.ట్రాక్టర్ ను ఫోటో తీస్తుండగా అక్కడి నుంచి వెళ్లిపోయిందని తెలిపారు. ఇప్పుడు ఒక జెసిబి ట్రాక్టర్ వెళ్ళిపోయింది. మైనింగ్ అధికారులు జెసిబిని సంఘటన స్థలం నుంచి తీసుకువచ్చి స్థానిక పోలీసులకు అప్పగించినట్లు తెలిపారు.జెసిబిని తాము సీజ్ చేస్తున్నట్లు మైనింగ్ అధికారి తమకు తెలిపినట్లు బాధితులు తెలిపారు. రెవిన్యూ అధికారులు స్పందించి తమ భూమిని తమకు అప్పగించాలని బాధితులు కోరారు.

## ఇంటర్‌లో మార్కులే విద్యార్థి జీవితాన్ని నిర్దేశిస్తాయి

- గిరిజన విద్యార్థులను ఎంసెట్, నీట్ లాంటి పోటీ పరీక్షలకు సిద్ధం చేయాలి
- ఉమ్మడి జిల్లా గురుకులాలు, ఈఎంఆర్ఎస్ పాఠశాలల ప్రిన్సిపాళ్లతో సమీక్షలో ఐటీడీఏ పీవో రాల్

**భద్రాచలం, జనవరి 2 (డిడి9 వార్త)**

గురుకులం పాఠశాల, కళాశాలలో చదివే విద్యార్థినీ విద్యార్థులు పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ పరీక్షలలో అత్యుత్తమ మార్కులు సాధిస్తేనే పిల్లలకు మంచి భవిష్యత్తు ఉంటుందని ఆ దిశగా ప్రిన్సిపాల్ లు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వెనుక పడ్డ పిల్లలను గుర్తించి ప్రత్యేక విద్యాబోధన చేయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. శుక్రవారం నాడు ఐటీడీఏ సమావేశ మందిరంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా గురుకుల పాఠశాల, కళాశాలలు, ఈఎంఆర్ ఎస్ పాఠశాలకు, సి ఓ ఈ, ఎస్ ఓ ఈ ప్రిన్సిపాల్ లతో పదవ తరగతి, ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులను వార్షిక పరీక్షలకు సన్నద్ధం చేసేందుకు తీసుకోవలసిన కార్యాచరణపై ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుకులంలో చదివే పిల్లలకు పదవ తరగతి పరీక్షలలో వచ్చే మార్కుల ఆధారంగా పై చదువులు చదవడానికి ఆస్కారం కలుగుతుందని, అందుకు పదో తరగతి, ఇంటర్మీడియట్ చదివే విద్యార్థిని విద్యార్థులు అత్యుత్తమ మార్కులతో పాసయ్యేలా సంబంధిత ప్రిన్సిపాల్ కు ఉదయం, సాయంత్రం ప్రత్యేక స్టడీ అవర్స్ నిర్వహించాలని అన్నారు. గురుకులాల్లో చదివే పిల్లల ఎవరు ఫెయిల్ కావద్దని, ఇంటర్మీడియట్ లో అత్యుత్తమ మార్కులు సాధించి ఎంసెట్, నీట్, కాంపిటీటివ్ పరీక్షలు రాసి ఎంబిబిఎస్ మరియు ఇంజనీరింగ్ లో సీట్లు సంపాదించేలా చూడాలని అన్నారు. ప్రతిరోజు నిర్వహించే స్లిప్ టెస్టులలో మార్కులు తగ్గకుండా చూడాలని అన్నారు. గత సంవత్సరం సి ఓ ఈ, ఎస్ ఓ ఈ, యు ఆర్ జె సి కళాశాలలో చాలామంది పిల్లలు వివిధ సబ్జెక్టులలో ఫెయిల్ అయ్యారని ఈ సంవత్సరం అలా జరగకుండా చూడాలని అన్నారు. సంక్రాంతి సెలవులపై ఇండ్లకు వెళ్లిన పిల్లలను సెలవులు ముగియగానే కళాశాలకు వచ్చేలా చూడాలని, పిల్లలకు మెనూ ప్రకారం ఆహారంతో పాటు వారికి కావలసిన మౌలిక వసతులు ఫ్యాన్స్, లైట్లు, మంచినీటి సౌకర్యం ప్రతి ఇన్స్టిట్యూషన్లో ఉండాలని, పిల్లలను సక్రమమైన పద్ధతిలో క్రమశిక్షణగా ఉండేలా చూడాలే తప్ప ఎవరిని దండించకూడదని, పిల్లలు సరియైన పద్ధతిలో ఉండకపోతే వారి తల్లిదండ్రుల దృష్టికి తీసుకొని పోవాలని అన్నారు. ప్రిన్సిపాల్ మరియు సిబ్బంది అందరూ కలిసిమెలిసి ఉండాలని, పిల్లలతో ఏ పనులు చేయించకూడదని, అవసరమైతే 15 రోజులకు ఒకసారి అందరూ కలిసి శ్రమదానం చేసి వారి ఇన్స్టిట్యూషన్ లను శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ఈ సంవత్సరం ఇంటర్మీడియట్ పరీక్షలు ఆన్లైన్లో ఉంటున్నందున కొన్ని ఇన్స్టిట్యూషన్లకు కంప్యూటర్లు సరఫరా చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్సిఓ గురుకులం అరుణకుమారి, ఈఎంఆర్ఎస్, ఎస్ ఓ ఈ, సి ఓ ఈ, యు ఆర్ జె సి కళాశాలల ప్రిన్సిపాల్ మరియు ఏవో నరేందర్ తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా భద్రాచలంలో పొదెం వీరయ్య జన్మదిన వేడుకలు

- **పూజలు, రక్తదానం, అన్నదానం... సేవా కార్యక్రమాలతో ప్రజానేతకు ఘననీరాజనం**

**భద్రాచలం, జనవరి 2 (డిడి9 వార్త)**

భద్రాచలం నియోజకవర్గంలో గౌరవ తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, మన ప్రియతమ జననేత పొదెం వీరయ్య జన్మదిన వేడుకలు గురువారం అత్యంత ఘనంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జననేతకు ఘననీరాజనం అర్పించారు.

ఈ సందర్భంగా శుక్రవారం చైర్మన్ పొదెం వీరయ్య భద్రాచలంలోని సాయిబాబా ఆలయాన్ని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు సాదర స్వాగతం పలికి, వేద ఆశీర్వచనాలతో ఘనంగా సన్మానించారు. దైవ ఆశీస్సులతో అనంతరం జన్మదిన కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి.

భద్రాచలం లోని చైర్మన్ గారి క్యాంప్ కార్యాలయంలో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని పొదెం వీరయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

నాయకులు, కార్యకర్తలతో జరిగిన ఆత్మీయ అభినందన సమావేశం అనంతరం ఉదయం 11.00 గంటలకు యువజన కాంగ్రెస్ మరియు పలు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి యువత ఉత్సాహంగా స్పందించి రక్తదానం చేసి సామాజిక బాధ్యతకు నిదర్శనంగా నిలిచారు.

తదుపరి మధ్యాహ్నం 12.00 గంటలకు కూనవరం రోడ్డులోని సరోజినీ వృద్ధాశ్రమంలో వృద్ధులు, అనాథలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ పొదెం వీరయ్య వృద్ధులతో మమేకమై, వారి ఆశీర్వాదాలు స్వీకరించడం అందరినీ ఆకట్టుకుంది.

ఈ కార్యక్రమాల్లో తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ ఉద్యోగులు కూడా పాల్గొని చైర్మన్ గారికి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా కార్పొరేషన్ నూతన సంవత్సర క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ కార్యక్రమాలు కూడా నిర్వహించారు.

తదుపరి సాయంత్రం షెడ్యూల్ ప్రకారం ఆటో యూనియన్, జేఏసీ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు, వికలాంగులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

మొత్తంగా రోజంతా జరిగిన కార్యక్రమాలు వేడుక వాతావరణంలో కొనసాగగా, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అభిమానులు, ప్రజలు భారీగా పాల్గొని ఈ వేడుకలను విజయవంతం చేశారు.








# సేవా భావంతో సాగిన పొదెం వీరయ్య జన్మదిన వేడుకలు

**భద్రాచలం జనవరి02 ( డిడి9 వార్త )**

భద్రాచలం నియోజకవర్గంలో తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, మన ప్రియతమ జననేత శ్రీ పొదెం వీరయ్య జన్మదిన వేడుకలు రోజంతా ఘనంగా కొనసాగగా, సాయంత్రం కూడా అత్యంత వైభవంగా, సేవా భావంతో నిర్వహించబడ్డాయి.

ఈ కార్యక్రమాల కొనసాగింపుగా సాయంత్రం 7.00 గంటలకు భద్రాచలం ఏరియా ఆసుపత్రి కోడలి వద్ద ఉన్న ఆటో జేఏసీ కార్యాలయంలో ఆటో యూనియన్, జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటో కార్మికులు, యూనియన్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని చైర్మన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వికలాంగుల హాస్టల్‌లో చైర్మన్ పొదెం వీరయ్య వికలాంగులతో ముచ్చటించి, వారి మధ్య కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. వికలాంగుల పట్ల ఆయన చూపిన మానవీయ దృక్పథం అందరినీ హృదయపూర్వకంగా ఆకట్టుకుంది. తదుపరి బస్టాండ్ సెంటర్‌లోని బస్టాండ్ ఆటో స్టాండ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జన్మదిన సంబరాల్లో పాల్గొని కేక్ కట్ చేసి వేడుకలను మరింత ఉత్సాహభరితంగా మార్చారు. ఈ కార్యక్రమాల్లో ఆటో డ్రైవర్లు, కార్మికులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ప్రత్యేకంగా చర్ల, వెంకటాపురం, వాజేడు, దుమ్ముగూడెం మండలాల నుంచి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భద్రాచలం చేరుకుని, పొదెం వీరయ్యకు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. వివిధ మండలాల నుంచి వచ్చిన కార్యకర్తల ఉత్సాహభరిత పాల్గొనడం వేడుకలకు మరింత శోభను చేకూర్చింది. ఈ సందర్భంగా పొదెం వీరయ్య మాట్లాడుతూ, తన జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ, కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించిన ఆటో యూనియన్లు, జేఏసీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ప్రజల ప్రేమాభిమానాలే తనకు నిజమైన బలమని, సమాజంలోని ప్రతి వర్గం సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు.

# తప్పుల తడకగా రామగుండం కార్పొరేషన్ ముసాయిదా ఓటర్ల జాబితా

- **మరణించినవారు, వలస వెళ్ళినవారి పేర్లతో డ్రాఫ్ట్ విడుదల**
- **అధికారపార్టీకి అనుకూలంగా డివిజన్ల పునర్విభజన – తీవ్ర ఆరోపణలు**
- **ఇంటింటి పరిశీలన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలి : మద్దెల దినేష్**

**పెద్దపల్లి బ్యూరో, జనవరి 02 (డిడి9 వార్త):**



రామగుండం నగర పాలక సంస్థలో గతంలోనే అసంపూర్తిగా చేపట్టిన డివిజన్ల పునర్విభజన ప్రక్రియ, తాజాగా విడుదల చేసిన ముసాయిదా ఓటర్ల జాబితాలో తీవ్ర లోపాలకు కారణమైందని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ ఆరోపించారు. అధికార పార్టీకి అనుకూలంగా డివిజన్ల పునర్విభజన చేపట్టిన యంత్రాంగం, ఇప్పుడు విడుదల చేసిన ముసాయిదా ఓటర్ల జాబితాను పూర్తిగా తప్పుల తడకగా రూపొందించిందని విమర్శించారు. మరణించినవారి పేర్లు, ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారి ఓట్లు, ఒకే ఓటరును రెండుసార్లు నమోదు చేయడం, మహిళా ఫోటోతో పురుష ఓటర్‌గా నమోదు చేయడం వంటి అనేక లోపాలు బయటపడ్డాయని తెలిపారు. 2026 ఫిబ్రవరిలో రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో, జనవరి 1న రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని 60 డివిజన్లకు ముసాయిదా ఓటర్ల జాబితాను విడుదల చేసినట్లు ఆయన గుర్తు చేశారు. జనవరి 5లోపు అభ్యంతరాలు తెలపాలని అధికారులు సూచించినప్పటికీ, జాబితా పూర్తిగా లోపభూయిష్టంగా ఉందని అన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తొడుపునూరి రమేశ్ కుమార్‌తో కలిసి ముసాయిదా జాబితాను పరిశీలించిన సందర్భంగా ఈ లోపాలు వెలుగులోకి వచ్చాయని చెప్పారు. పూర్తి స్థాయిలో పరిశీలిస్తే మరిన్ని తప్పులు బయటపడే అవకాశం ఉందని హెచ్చరించారు. ఇంటింటి సర్వే నిర్వహించి, నిజమైన ఓటర్లను గుర్తించి, తప్పులన్నింటినీ సవరించిన తర్వాతనే కార్పొరేషన్ ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని ఆయన డిమాండ్ చేశారు. అధికార పార్టీ నేతల కోసం కొంతమంది అధికారులు అహర్నిశలు పనిచేస్తున్న తీరు సిగ్గుచేటని విమర్శించారు. ఈ అంశంపై త్వరలో ఎన్నికల కమిషన్‌ను కలిసి, తప్పుల తడకగా ఉన్న ఓటర్ల జాబితా మరియు డివిజన్ల పునర్విభజనపై అధికారికంగా ఫిర్యాదు చేస్తామని మద్దెల దినేష్ స్పష్టం చేశారు.





# వనయోగి దేశ్ పాండే స్మరణోత్సవాలు

**చర్ల, జనవరి 2 (డిడి 9వార్త)**

శ్రీమాన్ బాల సాహెబ్ దేశ్ పాండే స్మరణోత్సవాలను దేశవ్యాప్తంగా 26 డిసెంబర్ 2025 నుంచి 5 జనవరి 2026 వరకు ఘనంగా నిర్వహిస్తారు. అందులో భాగంగానే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల యందు తెలంగాణ వనవాసి కళ్యాణ పరిషత్ సహ మహిళా ప్రముఖ్ పెద్దాడ ఆశాలత స్మరణోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శ్రీమాన్ బాలా సాహెబ్ దేశ పాండే 26 డిసెంబర్ 1956 లో ఛత్తీస్ గడ్ రాష్ట్రంలోని జస్పూర్ గ్రామంలో వనవాసి కళ్యాణ పరిషత్ ను స్థాపించడం జరిగిందనన్నారు. స్థాపించిన సమయంలో అయిదుగురు విద్యార్థులతో ప్రారంభమైన పాఠశాల ఇప్పటి వరకు దేశవ్యాప్తంగా 250 హాస్టల్స్ 1200 వనవాసి ఆచార్య విద్యా కేంద్రాలు నడుస్తున్నాయి. బాల సాహెబ్ బారిస్టర్ గా తన జీవిత ప్రస్థానాన్ని కొనసాగిస్తూ నిర్విరామ కృషితో, దృఢ సంకల్పంతో తన జీవితంలో సాధించిన విజయాలు ఆయన జీవిత చరిత్రను గురించి విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇంటూరి భాస్కర్ ఉపాధ్యాయులు ఉషా కిరణ్ ఆనంద కుమారి పెద్దాడ ప్రవల్లిక పాల్గొన్నారు.

# కేజీబీవీ విద్యార్థినులకు అండగా సబ్ కలెక్టర్

- **ఐఐటీ, నీట్ కోచింగ్ పుస్తకాల పంపిణీ – సబ్ కలెక్టర్ మ్రినాలి శ్రేష్ట**

**భద్రాచలం, జనవరి 2 (డిడి9 వార్త)**

భద్రాచలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థినిలకు IIT-JEE, NEETతో పాటు ఇతర పోటీ పరీక్షల సన్నాహకానికి అవసరమైన మద్దతు అందించేందుకు భద్రాచలం సబ్ కలెక్టర్ మ్రినాలి శ్రేష్ట చొరవ చూపారు. శుక్రవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో కేజీబీవి విద్యార్థినిలకు గ్రూప్స్ మెయిన్స్, IIT-JEE, NEETకు సంబంధించిన కోచింగ్, రిఫరెన్స్ పుస్తకాలను అందజేశారు. ఇటీవల కేజీబీవి పాఠశాల సందర్శన సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థినిలు చేసిన అభ్యర్థన మేరకు వెంటనే స్పందించి ఈ పుస్తకాలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినీలతో సంభాషించిన సబ్ కలెక్టర్, పోటీ పరీక్షలకు సన్నాహక వ్యూహాలపై మార్గదర్శనం అందించారు. క్రమశిక్షణతో కూడిన అధ్యయన విధానాలను అలవర్చుకోవాలని, అందుబాటులో ఉన్న విద్యా వనరులను పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు. విద్యార్థులు తమ విద్యా, కెరీర్ లక్ష్యాలలో రాణించేలా అవసరమైన అన్ని మద్దతు అందించేందుకు సబ్‌డివిజనల్ అడ్మినిస్ట్రేషన్ కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ స్రవంతి, ఉపాధ్యాయులు యశోద, కావ్య, శ్వేత, వెంకటలక్ష్మి, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

